8CTR1:8CTR1.qxd 10/7/2026 11:46 PM Page 1



తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక వార్త
30 ఏళ్ల ప్రస్థానం వార్త వార్షికోత్సవం 1996 - 2026

## రోడ్డు ప్రమాదంలో విద్యార్థి మృతి
### మరో విద్యార్థికి తీవ్ర గాయాలు


రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఇంజనీరింగ్ విద్యార్థి మహేష్, గాయాలైన వంశీ

పుత్తూరురూరల్, అక్టోబరు 7 ప్రభాతవార్త: పుత్తూరు పట్టణ సమీపంలోని గోవిందపాళెం వద్ద బుధవారం జరిగిన రోడ్డుప్రమాదంలో ఇంజ నీరింగ్ విద్యార్థి మృతి చెందగా, మరో విద్యార్థికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాలు ఇలా... అనంతపురం జిల్లా బెల్లుగుప్ప మండలం గంగవరం ప్రాంతాలకు చెందిన మహేష్, మరో విద్యార్థి వంశీ పుత్తూరులోని ఎస్వీపీసెట్ కళాశాలలో సీఎస్ఈ ఫైనల్ ఇయర్ చదువుతున్నారు. బుధవారం ద్విచక్రవాహనంపై పుత్తూరు నుంచి తిరుపతి వైపు బైపాస్ రోడ్డులో వెళుతుండగా గోవిందపాళెం వద్ద ప్రమాదం జరిగింది. రెండు లారీల మధ్య నుంచి ద్విచక్రవాహనం వెళ్లే క్రమంలో ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో మహేష్ అక్కడికక్కడే మృతి చెందాడు. మరో విద్యార్థి వంశీకి తీవ్ర గాయాలయ్యాయి. అతడిని పుత్తూరు ప్రభుత్వాస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ప్రసన్న వెంకటేశ్వరునికి పవిత్ర సమర్పణ

వడమాలపేట, అక్టోబరు 7 ప్రభాతవార్త:



అప్పలాయగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామివారి ఆలయంలో పవిత్రోత్సవాల్లో భాగంగా బుధవారం శాస్త్రోక్తంగా పవిత్ర సమర్పణ జరిగింది. ఉదయం సుప్రభాతసేవలో స్వామివారిని మేల్కొలిపిన అర్చకులు నిత్యకైంకర్యాలను నిర్వహించారు. యాగశాలలో వైదిక కార్యక్రమాలు, స్నపన తిరుమంజనం నిర్వహించారు. అనంతరం పవిత్రాలను తీసుకొచ్చి ఉభయదేవేరులతో పాటు స్వామివారికి, ఆలయ గోపురం, ధ్వజస్తంభం తదితర ప్రదేశాలలో సమర్పించారు. సాయంత్రం తిరుచ్చి వాహనంపై తిరు వీధుల్లో విహరించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఈవో హరీంద్రనాథ్, ఏఈవో దేవరాజులు, సూపరింటెండెంట్ శ్రీవాణి, ఆలయ అధికారి వేణుగోపాల్, ఆలయ ప్రధాన అర్చకులు సూర్యకుమారాచార్యులు, రమణాచార్యులు, వేద పండితులు, టీటీడీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సత్యవేడు"దేశం"లో
# నాలుగు ముక్కలాట!
### -పార్టీ పరువుపోతోందని స్థానిక నేతల ఆవేదన
### -ఇన్‌ఛార్జి యవ్వారంతో ఓటుబ్యాంకుకు చిల్లులు

సత్యవేడు, అక్టోబరు 6 ప్రభాతవార్త:




తిరుపతి జిల్లాలో టిడిపికి కంచుకోటగా ఉన్న సత్యవేడు నియోజకవర్గంలో తెలుగు తమ్ముళ్ళ మధ్య నాలుగు ముక్కలాట సాగుతోంది. ఇక్కడ అధికార టిడిపి ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కొనసాగుతున్నా ఇన్‌ఛార్జి శంకర్‌రెడ్డి తీరుతో పార్టీలో లుకలుకలతో పరువు పోతోందని స్థానిక నాయకులు బహిరంగ ఆవేదన వెలిబుస్తున్నారు. నియోజకవర్గంలో నేతల మధ్య వర్గపోరు తారా స్థాయికి చేరుకుంది. నాలుగు ముక్కలుగా విడిపోయి ఎవరికి వారే అనే చందంగా తయారయ్యారని కార్యకర్తలు బహిరంగంగా వ్యాఖ్యలు చేస్తున్నారు. ఇటీవల సత్యవేడు నియోజకవర్గం పర్యటనలకు వచ్చిని సిఎం, టిడిపి అధినేత చంద్రబాబునాయుడు సైతం అందరూ కలసి పనిచేయాలని, ప్రజలకు చేరువగా ఉండాలని, వారి సమస్యలు పరిష్కరించే చొరవ చూపాలని హితవు చేశారు. ఆ హితోక్తులు ఇన్‌ఛార్జికి ఆయన అనుచరులకు పెడచెవిన పడలేదన్నట్లు వ్యవహరిస్తున్నారు. పార్టీలో కేడర్ కూడా నాలుగుముక్కలాటలో అయోమయంలో కొట్టుమిట్టాడుతున్నారు. నియోజకవర్గంలో వెరసి నాయకుల మధ్య సమన్వయ లోపం, ఆధిపత్య పోరుతో పార్టీ ప్రతిష్ట దెబ్బతీసే పరిస్థితి వచ్చిందని అంటున్నారు.సత్యవేడు కో-ఆర్డినేటర్ తనయుడు మాజీ జడ్పీటీసీ భర్త రాకతో ఈ ఆధిపత్య పోరుకు మరింత ఆజ్యం పోసినట్లయిందని పార్టీలో ఓ వర్గం బాహాటంగా ఆరోపిస్తుంది. పార్టీ ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ కూరపాటి శంకర్‌రెడ్డి మద్ధతుతో మాజీ జడ్పీటీస భర్త చంద్రశేఖర్ ఒక వర్గంగా ఏర్పడగా, మండల పార్టీ అధ్యక్షుడు శివకుమార్‌నాయుడు తనకంటూ సొంతంగా మరో వర్గాన్ని నడిపిస్తున్నారు. ఇక స్థానిక ఎమ్మెల్యే అండదండలతో మాజీ జడ్పీ వైస్ ఛైర్మన్ సుందరరామిరెడ్డి, లోకయ్యరెడ్డి, నరేంద్ర మరో వర్గంగా చలామణి అవుతుండగా, మాజీ మండల అధ్యక్షుడు పరమశివం, ప్రవీణ్‌కుమార్‌రెడ్డిలు తటస్థంగా ఉంటూనే తమకంటూ ఓ ప్రత్యేక వర్గంగా వ్యవహరిస్తున్నారు. ఇలా ఎవరికి వారే విడిపోయి కార్యక్రమాలు చేస్తుండడంతో ఏ నాయకుడి వెంట నడవాలో తెలియక ద్వితీయ శ్రేణి నాయకులు, కార్యకర్తలు అయోమయంలో కొట్టుమిట్టాడుతున్నారు. ఇటీవల శ్రీసిటీ పర్యటనకు విచ్చేసిన ముఖ్యమంత్రి,టిడిపి అధినేత చంద్రబాబునాయుడు నియోజకవర్గనేతలందరిని పిలిపించి అభిప్రాయాలు తీసుకున్నారు. పార్టీ ముఖ్యమని, అందరూ మనస్పర్థలు వీడి, ఏకతాటిపై నిలిచి పార్టీ కార్యక్రమాలు నిర్వహించాలని గట్టిగా దిశా నిర్దేశం చేశారు.అయినా వలసనేతలతో నియోజకవర్గంలో టిడిపి బీటలు వారేపరిస్థితి ఉందని కార్యకర్తలు అసహనం చెందుతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పార్టీలో నెలకొన్న ఈ వర్గపోరు, అసమ్మతి పార్టీకి తీవ్ర నష్టం చేకూర్చే ప్రమాదం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే పార్టీ నష్టపోవడం ఖాయమని, ఇప్పటికైనా అధిష్టానం సత్యవేడుపై ప్రత్యేక దృష్టి సారించి పరిస్థితిని చక్కదిద్దాలని పార్టీ శ్రేణులు కోరుతున్నాయి.

# తూర్పు మండలాల్లో స్థానిక ఎన్నికల హడావిడి

శ్రీకాళహస్తి అక్టోబర్ 7 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి నియోజకవర్గంలో స్థానిక ఎన్నికలు, మున్సిపాలిటిలో డీలిమిటేషన్ ప్రప్రకియ హడావిడి ప్రారంభమైంది. అనంతపురంలో జరిగిన ఎన్నికల సమీక్షా సమావేశానికి హాజరైన కమిషనర్ కెవి కృష్ణారెడ్డి బుధవారం జిల్లా కలెక్టర్ సమీక్షలతో బిజీ అయ్యారు.ఇక మండలాల్లో సకూడా ఎన్నికల హడావిడి చోటు చేసుకుంది. అధికార గణం ఏర్పాట్లలో నిమగ్నం కాగా రాజకీయ నాయకులు తమ సమీక్షల్లో తలమునకలై ఉన్నారు. ఎవరి అంచనాలు వారి అన్నట్లు మారింది. ముఖ్యంగా శ్రీకాళహస్తి మున్సిపాలిటి, తొట్టంబేడు మండలాల్లో ఎన్నికల హడావిడి జోరుగా సాగుతుంది.శ్రీకాళహస్తి మున్సిపాలిటి ఎన్నికలు జరుగుతాయా. లేదా? అనే సందిగ్ధంకు కోర్టు తెర వేసింది. దాంతో గతంలో వైకాపా పాలనలో నిర్వహించిన డీ లిమిటేషన్ ప్రక్రియను పక్కన పెట్టి ప్రస్తుతం పాలకులు 80 వేల జనాభా ఉంటే కౌన్సిలర్ల సంఖ్య, వార్డుల సంఖ్యను పెంచాలని ఆదేశించారు. దాంతో శ్రీకాళహస్తి మున్సిపాలిటిలో విలీనమయ్యే నారాయణపురం, ఊరందూరు, బూరగమానుకంద్రిగల సమస్య శ్రీకాళహస్తి మండల అధికారులకు క్లియర్ అయ్యింది. ఈ ప్రాంతాలు శ్రీకాళహస్తి మున్సిపల్ పరిధిలోకి వస్తాయి. దాంతో శ్రీకాళహస్తి మండల అధికారులు తమ మండల ప్రక్రియను వేగవంతం చేస్తున్నారు.

### శ్రీకాళహస్తి మున్సిపాలిటిలో . . .

శ్రీకాళహస్తి మున్సిపాలిటిలో ఎన్నికలు జరుగుతాయని సుమారు నెల నుంచి స్థానిక శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి కార్యకర్తలను సమాయత్తం చేస్తున్నారు.ఈ నేపథ్యంలో అధికారులు కొంత కాలంగా సందిగ్దంలో పడ్డారు.అంతేకాక ఎన్నికల కమిషన్ కోరిన ృవివరాల మేరకు జిల్లా కలెక్టర్ కూడా శ్రీకాళహస్తి మున్సిపాలిటి మినహా అని సమాచారం ఇవ్వటంతో అన్ని మున్సిపాలిటీలతో పాటు ఇక్కడ ఎన్నికలు జరుగుతాయా? లేక రెండవ విడతలో జరుగుతాయా? అనేది చర్చనీయాంశంగా మారింది. అయితే కోర్టు లో కేసులు పరిష్కారంకావటంతో ఇక్కడి మున్సిపల్ అధికారులకు 'డీలిమిటేషన్' ప్రక్రియనుపూర్తి చేయాలని ఆదేశాలందినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో బుధవారం కమిషనర్ మున్సిపల్ కార్యాలయంలోని ఎన్నికల విభాగం అధికారులు సిబ్బందిని సమాయత్తం చేసారు.గతంలో డీలిమిటేషన్ ప్రక్రియలోని లోపాలను సరిదిద్దుటకు పరిశీలనలు చేపట్టారు. ఈ సారి పట్టణంలోని 35 వార్డులతో పాటు గ్రామాలు, రాజీవ్‌నగర్ పరిసరాల్లో వార్డుల సంఖ్య పెరుగుతుంది.కాబట్టి వార్డుల విభజన ప్రక్రియకు శ్రీకారం చుట్టారు.

### డీలిమిటేషన్ ప్రక్రియలో మున్సిపాలిటి



### తొట్టంబేడులో సందడి:

స్థానిక సంస్థల ఎన్నికల్లో తొట్టంబేడు మండలం పాస్ట్‌గా ఉన్నారు. ఇటు తెలుగుదేశం,అటు వైకాపాల నాయకులు పదవుల కోసం కలలు కంటున్నారు. తెలుగుదేశం పార్టీ తరఫున మండలాధ్యక్షపదవి ఆశించే వారి సంఖ్య గణనీయంగా ఉన్నా కన్నలికి చెందిన ప్రతాప్‌రెడ్డికే స్థానిక నాయకత్వం మొగ్గు చూపుతుందనే ప్రచారం జరుగుతుంది. అయితే అధిష్టానం మాత్రం మౌనంగా ఉంది. ఎందుకంటే రిజర్వేషన్లు ప్రకటించే వరకు ఏ నిర్ణయం తీసుకోలేరు. ఈ నేపథ్యంలో ఆశావహులు మాత్రం ఉత్కంఠతతో ఎదురు చూస్తున్నారు.గతంలో ఈ నియోజకవర్గంలోని మండలాలు అన్ని దాదాపుగా మహిళలకు రిజర్వేషన్ అయ్యింది.మరి ఈ సారి ఏ మండలం రిజర్వేషన్‌లో ఎవరికి దక్కుతుందో అని ఎదురు చూస్తున్నారు. కాగా వైకాపా కూడా ఉత్సాహంగా ఉంది. కన్నలికి చెందిన న్యాయవాది బంధువు పేరు ప్రముఖంగా వినబడుతుంది.

## వికసిత్ భారత్ లక్ష్యంలో మనం సైతం
### -తిరుపతిలో సేవా సంకల్ప్ జ్యోతి యాత్ర విజయవంతం



తిరుపతి,అక్టోబర్ 7ప్రభాతవార్త:

ప్రధాని నరేంద్ర మోదీ 25 ఏళ్ళ ప్రజాసేవను పురస్కరించుకుని సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా తిరుపతిలో సేవా సంకల్ప్ జ్యోతి యాత్ర నిర్వహించారు. ఆయన నాయకత్వంలో దేశం సాధిస్తున్న ప్రగతి, 2047 నాటికి వికసిత్ భారత్ నిర్మాణం కోసం చేస్తున్న కృషిని ప్రజల్లోకి తీసుకెళ్లే లక్ష్యంతో ఈ జ్యోతి యాత్ర చేపట్టారు.దేశ సేవకు అంకితమైన ప్రధానమంత్రి మోదీ పాతికేళ్ళ ప్రజాజీవితం యాత్ర టిఎం ఆర్ కళ్యాణం మండపం నుండి లీలా మహల్ సర్కిల్ వరకు బుధవారం ఉదయం సాగింది. ఈ కార్యక్రమానికి ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి,బిజెపి తిరుపతి జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. బిజెవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హరికృష్ణ ,రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుడుపల్లి పృథ్వీ రెడ్డి , జిల్లా అధ్యక్షుడు పార్థ, కన్వీనర్ జీవన్, బిజెపి నాయకులు గుండాల గోపినాథ్‌రెడ్డి, పొ నగంటిభాస్కర్, చెంగల్‌రాయలు, పుష్పలత, డాక్టర్ శ్రీహరి,పార్థసారథి, బాలాజీ, నరేష్ పలువురు జిల్లా, నగర స్థాయి నాయకులు, మండల అధ్యక్షులు, మోర్చాల ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ యాత్రలో బిజెపి, బిజెవైఎం నాయకులు, మండల కమిటీ సభ్యులు, వివిధ మోర్చాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. 25 ఏళ్ల సేవ - 25 ఏళ్ల సంకల్పం - వికసిత్ భారత్ వైపు నిరంతర ప్రయాణం అనే సందేశంతో ఈ కార్యక్రమం కొనసాగింది.

## ఏనుగు దాడిలో రైతుకు తీవ్ర గాయాలు



చిన్నగొట్టిగల్లు అక్టోబరు 7 ప్రభాతవార్త : మండలంలోని చిట్టిచర్ల పంచాయతీ తుమ్మచేనుపల్లెకు చెందిన రైతు జి. హరినాథ్‌రెడ్డిపై ఒంటరి ఏనుగు దాడి చేసింది. ఈ ఘటనలో రైతు కిందపడి పోవడంతో కాలు విరిగి తీవ్రంగా గాయపడ్డారు. కుటుంబ సభ్యులు వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఏనుగు సంచారంతో గ్రామస్థులు, రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## నీటి సంపులో..మహిళ మృతదేహం..!
### మృతిపై అనుమానాలు



గంగవరం, అక్టోబరు 7 ప్రభాతవార్త : బుధవారం మధ్యాహ్నం గంగవరం పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న గృహాల సముదాయంలో ఓ మహిళ మృతదేహం మంచినీటి సంపులో తేలియాడుతుండడం పలు అనుమానాలను రేకెత్తిస్తోంది. స్థానికుల కథనం మేరకు.. తిరుపతి జిల్లా చంద్రగిరికి చెందిన జయమ్మ,లేట్ చెంగ్రాయుడు దంపతుల కుమార్తె మాధవి(33)కి మండలంలోని గంగవరం పంచాయతీ నడింపల్లె గ్రామానికి చెందిన గిరిజమ్మ,లేట్ ఆనంద దంపతుల కుమారుడు ప్రకాష్‌తో తొమ్మిదేళ్ళ క్రితం వివాహం జరిగింది.వివాహం అనంతరం ప్రకాష్ మాధవిలు నడింపల్లె గ్రామంలో నివాసం ఉంటున్నారు.ప్రకాష్ వృత్తి రిత్యా మండలంలోని మండల విద్యా వనరుల కేంద్రంలో సమగ్ర శిక్ష తాత్కాలిక ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్నాడు.ఈ నేపథ్యంలో ఎనిమిదేళ్ళుగా గంగవరం పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న గృహ సముదాయం నందు ఓ ఇంటిని అద్దెకు తీసుకుని అక్కడే జీవనం సాగించేవారు.మాధవి,ప్రకాష్ దంపతులకు కుమార్తె భవ్య(8), కుమారుడు చరణ్(5) సంతానం. ఈ క్రమంలో మాధవి తాను నివశిస్తున్న ఇంటి ప్రాంగణంలోని మంచినీటి సంపులో అనుమా నస్పద రీతిలో మృతి చెందిన సంఘటన మండలంలో సంచలనం రేపింది. గ్యాస్ డెలివరీ చేయడానికి వచ్చిన డెలివరీ బాయ్ సంపులో తేలియాడుతున్న మాధవి మృతదేహాన్ని చూసి షాక్‌కు గురైయాడు. వెంటనే మృతురాలి భర్తకు,చుట్టుపక్కల వారికి,పోలీసులకు సమాచారం అందించాడు.విషయం తెలుసుకున్న గంగవరం అర్బన్ సిఐ రాంభూపాల్ సిబ్బందితో కలిసి ఘటన స్థలాన్ని పరిశీలించి మృతదేహన్ని శవ పరీక్ష నిమిత్తం పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతురాలి తల్లి జయమ్మ ఫిర్యాదు మేరకు అనుమానస్పదం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అందరితో కలివిడిగా ఉండే మాధవి ఆకస్మిక మృతి చెందడం స్థానికుల హృదయాలను కలచివేసింది.సిఐ రాంభూపాల్ ఆధ్వర్యంలో పోలీసులు కేసు దర్యాపు చేస్తున్నారు.

## బాల్య వివాహాల్ల కట్టడిపై
# విస్తృతంగా అవగాహన
### - కలెక్టర్ సుమిత్‌కుమార్

చిత్తూరు, అక్టోబర్ 7 ప్రభాతవార్త:

బాల్యవివాహాల నిర్మూలనపై క్షేత్ర స్థాయిలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ పేర్కొన్నారు. జడ్పీ కార్యాలయంలోని ప్రత్యేక సమావేశమందిరంలో బుధవారం కలెక్టర్ సుమిత్‌కుమార్ బాల్య వివాహాల నిర్మూలనపై లైజన్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ స్థాయిలో బాల్య వివాహ నిషేధం, పర్యవేక్షణ కమిటీలు క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహించాలని, మండల స్థాయి అధికారులు ఈ కమిటీల పనితీరును నిరంతరం పర్యవేక్షించి ఫాలోఅప్ చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే స్వయం సహాయక సంఘ సభ్యులతో గ్రామ సభల ద్వారా ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లోని విద్యార్థులందరికీ బాల్య వివాహాల దుష్పరిణామాలపై అవగాహన కల్పించాలన్నారు. ప్రతి వారం ఒక పీరియడ్‌ను విద్యార్థులతో నైతిక విలువలు, బాలల రక్షణ అంశాలు, నిరోధక విధానాలపై చర్చకు కేటాయించాలన్నారు. అలాగే జిఓఎంఎస్‌నెం.31, పీసీఎంఎపై అన్ని సీఎంపిఓలు, ఇతర కీలక స్టేక్ హోల్డర్లకు కెపాసిటీ బిల్డింగ్ శిక్షణ నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ సుగుణ, డిఎంహెచ్‌ఓ డాక్టర్ నాగ శశిభూషణ్‌రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి లక్ష్మీనారాయణ, సర్వశిక్షాభియాన్ పిఓ వెంకటరమణ, డిఆర్‌డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీదేవి, బీసీ సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ రబ్బానీ భాషా, జిల్లా మిషన్ కో-ఆర్డినేటర్ నిర్మల, డిసిపిఓ డాక్టర్ సుబ్రమణ్యం, సిడిపిఓలు పాల్గొన్నారు.

## సీమలో వలసలు ఆగలేదెందుకు?
### వైసీపీ పాలనపై ఎమ్మెల్యే ఆరణి ప్రశ్న



తిరుపతి విద్య అక్టోబర్ 7 ప్రభాత వార్త

రాయలసీమ అభివృద్ధి జరిగిందని వైసీపీ నేతలు చెప్పుకుంటే.. గత ఐదేళ్లలో సీమ నుంచి వలసలు ఎందుకు కొనసాగాయని తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ప్రశ్నించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌పై మాజీ మంత్రి రోజా చేసిన విమర్శలను ఆయన ఖండించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. గత ప్రభుత్వం భారీ అప్పుల భారం మిగిల్చినా సూపర్ సిక్స్ హామీల అమలుకు చర్యలు చేపట్టిందన్నారు. యువతకు ఉద్యోగ అవకాశాల కోసం మెగా డీఎస్సీ ద్వారా 16 వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేశామని, తాజాగా 166 గ్రూప్1 పోస్టులతో పాటు మరో 86 పోస్టులకు నోటిఫికేషన్లు ఇచ్చామని పేర్కొన్నారు.కుప్పానికి హంద్రీనీవా నీరు అందించిన ఘనతను వైసీపీ నేతలు తమ ఖాతాలో వేసుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరణి ఆరోపించారు. పులివెందులకు నీరు అందించే చర్యలు కూటమి ప్రభుత్వ హయాంలోనే చేపట్టామన్నారు. ఉద్దానం కిడ్నీ సమస్య పరిష్కారానికి పవన్ కల్యాణ్ కృషి చేస్తున్నారని తెలిపారు.స్థానిక సంస్థల ఎన్నికలను బ్యాలెట్ పద్ధతిలో నిర్వహించాలని వైసీపీ డిమాండ్ చేయడం వారి ఓటమి భయాన్ని సూచిస్తోందని విమర్శించారు. తిరుమల లడ్డూ కల్తీ నెయ్యి, ఆడుదాం ఆంధ్రా వ్యవహారాలపై వైసీపీ నేతలు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. గత పాలనను ప్రజలు మరచిపోలేదని, కూటమి ప్రభుత్వ పనితీరును గమనిస్తున్నారని ఆరణి శ్రీనివాసులు పేర్కొన్నారు.

# స్వర్ణముఖి పరివాహకంలో అక్రమ లేఔట్ల దందా?
### పక్కనే పక్కా భవనాలు.. పట్టించుకోని రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు?
### నదీ పరివాహక ప్రాంతంలో నిర్మాణాలకు అనుమతులెక్కడ? స్థానికుల ప్రశ్న

తిరుపతి రూరల్, అక్టోబరు 7 ప్రభాతవార్త :

స్వర్ణముఖి నదీ పరివాహక ప్రాంతమే అక్రమ లేఔట్లకు అడ్డాగా మారుతోందా? ప్రభుత్వ భూములు, నదీ పరివాహక ప్రాంతాల పరిరక్షణకు బాధ్యత వహించాల్సిన అధికార యంత్రాంగం కళ్ల ముందే అక్రమ నిర్మాణాలు సాగుతున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. తిరుపతి రూరల్ మండలం పాడిపేట లెక్క సమీపంలోని ....సర్వే నంబర్ 243లో స్వర్ణముఖి నదీ పరివాహక ప్రాంతాన్ని ఆనుకుని భారీగా హౌసింగ్ లేఔట్ అభివృద్ధి చేస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.. తిరుచానూరు-పూడి ప్రధాన రహదారికి ఆనుకుని ఉన్న ఈ ప్రాంతంలో సుమారు ....రెండు ఎకరాలకు పైగా విస్తీర్ణంలో అక్రమ లేఔట్ ఏర్పాటు చేస్తున్నారని.... గ్రామస్తులు చెబుతున్నారు. లేఔట్‌లో రహదారులు, ప్లాట్ల విభజన వంటి పనులు చేపట్టడంతో పాటు ఇప్పటికే కొన్ని చోట్ల పక్కా నిర్మాణాలు కూడా చేపడుతున్నారని ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా .మూడు, నాలుగు అంతస్తుల భవనాల నిర్మాణాలు జరుగుతున్నా సంబంధిత శాఖల అధికారులు అడ్డుకోకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది.... అని స్థానికులు పేర్కొంటున్నారు.

### నిబంధనలు గాలికి..!

నదీ పరివాహక ప్రాంతాల్లో నిర్మాణాలు, లేఔట్ల విషయంలో పలు శాఖల అనుమతులు, భూ వినియోగ నిబంధనలు, వరద ముప్పు వంటి అంశాలను పరిశీలించాల్సి ఉంటుంది. కానీ సర్వే నంబర్ 243లో జరుగుతున్నట్లు చెబుతున్న లేఔట్‌కు ....భూ వినియోగ మార్పిడి జరిగిందా? లేఔట్ అనుమతులు ఉన్నాయా?





ఇరిగేషన్ శాఖ నుంచి ఎన్‌ఓసీ తీసుకున్నారా? నిర్మాణాలకు పంచాయతీ లేదా ఇతర సంబంధిత అనుమతులు ఉన్నాయా?.... అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అనుమతులు లేకుండా నిర్మాణాలు సాగుతున్నట్లయితే వాటిని నిలిపివేసి చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉంటుంది. అయితే నిర్మాణాలు కళ్లముందే కొనసాగుతున్నా అధికారులు స్పందించకపోవడంపై స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

### ప్రభుత్వ భూములపై కన్ను?

తిరుపతి రూరల్ మండలంలో విలువైన ప్రభుత్వ భూములు, వాగులు, కాలువలు, నదీ పరివాహక ప్రాంతాలు ఆక్రమణలకు గురవుతున్నాయనే ఆరోపణలు ఇప్పటికే వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో స్వర్ణముఖి పరివాహక ప్రాంతంలో భారీగా లేఔట్ అభివృద్ధి చేస్తున్నారన్న ఆరోపణలు మరింత ఆందోళన కలిగిస్తున్నాయి. నదీ భూముల స్వరూపం మారితే భవిష్యత్తులో వరద ప్రవాహానికి ఆటంకం ఏర్పడి పరిసర ప్రాంతాలకు ముప్పు వాటిల్లే అవకాశం ఉందని.... స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా రెవెన్యూ, ఇరిగేషన్, పంచాయతీ తదితర శాఖలు సయుక్తంగా పరిశీలన వాస్తవ పరిస్థితులను వెల్లడించాలని కోరుతున్నారు.

### అధికారుల మోనం ఎందుకు?

లేఔట్ ఏర్పాటుకు ఎవరి అనుమతులు ఉన్నాయి? భూమి స్వరూపం ఏమిటి? ప్రభుత్వ భూమి ఏమైనా ఆక్రమణకు గురైందా? నదీ పరివాహక ప్రాంత పరిధిలో నిర్మాణాలు జరుగుతున్నాయా? నిర్మాణాలకు సంబంధిత శాఖల అనుమతులు ఉన్నాయా? అనే అంశాలపై సమగ్ర విచారణ జరపాల్సిన అవసరం ఉంది. అనుమతులు లేని నిర్మాణాలు అయితే వెంటనే నిలిపివేయాలి.. ప్రభుత్వ భూమి ఆక్రమణ జరిగితే స్వాధీనం చేసుకోవాలి.. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.... అని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించకపోతే ఈ వ్యవహారం మరింత పెద్ద వివాదంగా మారే అవకాశం ఉందని వారు హెచ్చరిస్తున్నారు. వాస్తవాలను వెలుగులోకి తెచ్చేందుకు సంబంధిత శాఖలు సర్వే నంబర్ 243పై సమగ్ర విచారణ చేపట్టి, భూ రికార్డులు, లేఔట్ అనుమతులు, నిర్మాణ అనుమతులు, నదీ పరివాహక పరిధిని బహిర్గతం చేయాల్సిన అవసరం ఉంది.

## స్థానిక ఎన్నికలకు ముందే...
# వైసిపిలో ప్రక్షాళన!
### తిరుపతి జిల్లా పగ్గాలు యువతనేత అభినయ్‌కి



తిరుపతి,అక్టోబర్ 7ప్రభాతవార్త:

రాష్ట్రంలో స్థానిక సంస్థలు జరగనున్న నేపథ్యంలో వైసిపి పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేపట్టింది. ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆ దిశగా మార్పులు చేస్తున్నారు. ఇందులో భాగంగా తోలిసారిగా వైసిపి తిరుపతి జిల్లా అధ్యక్షుడుగా యువనేత భూమన అభినయ్ రెడ్డిని నియమించారు. యువకుడు చురుకైన నాయకత్వం ఉండటంతో ఆయనపై పూర్తిస్థాయిలో పార్టీ బాధ్యతలు అప్పగించారు. ఇదివరకు ఉమ్మడి జిల్లా అధ్యక్షుడుగా ఉన్న భూమన కరుణాకర్‌రెడ్డిని కర్నూలు,నంద్యాల జిల్లాల కో ఆర్డినేటర్‌గా నియమించడంతో ఆ స్థానంలో అబినయ్‌కు అవకాశమిచ్చారు. తిరుపతి నియోజకవర్గ సమన్వయకర్త గా ఆయన పార్టీని మరింత పటిష్టం చేయడమే ఆయనకు జిల్లా అధ్యక్ష బాధ్యతలు అప్పగించడం జరిగిందని పార్టీలో నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.కాగా చిత్తూరు జిల్లా వైసిపి అధ్యక్షుడుగా ఎన్.వెంకటగౌడ్‌ను నియమించారు. రానున్న స్థానిక ఎన్నికల్లో యువనేతలు తమదైన రీతిలో పార్టీని మరింత బలోపేతం చేసే బాధ్యతలు తప్పనిసరైంది.

8 CTR 2:8 CTR 2.qxd 10/7/2026 11:48 PM Page 1



# సత్వరం కాంట్రాక్ట్ ఉద్యోగుల రెగ్యులైజేషన్



## - డిఎంహెచ్ఓ కార్యాలయం ఎదుట ధర్నా

**చిత్తూరు, అక్టోబర్ 7 ప్రభాతవార్త:**
వైద్య ఆరోగ్యశాఖలో దీర్ఘకాలంగా విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ డిఎంహెచ్ఓ కార్యాలయం ఎదుట వైద్యఆరోగ్యశాఖ కాంట్రాక్ట్ ఉద్యోగులు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి కాంట్రాక్ట్ ఉద్యోగ సంఘ నాయకులు మాట్లాడుతూ వైద్యశాఖలోని కాంట్రాక్ట్, పారా మెడికల్ ఉద్యోగులు సుదీర్ఘకాలంగా విధులు నిర్వహిస్తున్నామని, సుమారు 16 సంవత్సరాలుగా పారా మెడికల్ పోస్టులకు తగినంతగా రెగ్యులర్ నియామకాలు జరగకపోవడం వల్ల అర్హతలు, అనుభవం కలిగిన సిబ్బంది సుదీర్ఘకాలంగా కాంట్రాక్ట్ ఉద్యోగులుగానే కొనసాగుతున్నామని ఈ సమస్యకు పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. తమకు వర్తించే పేస్కేల్ అమలు చేయడంతో పాటు డిఎలు, హెచ్ఆర్ఎలతో కలిసి వంద శాతం గ్రాస్ జీతంను పునరుద్ధరించాలని, 2018 నుండి అమలులోకి వచ్చిన వేతన తగ్గింపును సమీక్షించాలని, భవిష్యత్తులో ఏర్పడే ఖాళీలను రెగ్యులర్ నియామక నోటిఫికేషన్ విడుదల చేసే ముందు ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న అర్హులైన కాంట్రాక్ట్ ఉద్యోగులను తగిన విధంగా పరిగణనలోకి తీసుకుని ఉద్యోగ అవకాశం కల్పించాలన్నారు. అలాగే పెండింగ్‌లో వున్న డిమాండ్లపై చర్చించడానికి ఎపిఎంహెచ్‌సి జెసి ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి నిర్దిష్ట కాలపరిమితిలో నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు శాంతకుమారి, శివనాంచారయ్య, పి.గీత, ఎం.వెంకటరమణ, బి.వంశీపవన్, ఎం.నరేష్, రవివర్మ, శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు పలమనేరు, కుప్పం,

## ప్రధాని మోడీ నేతృత్వంలో దేశం అప్రహిత ప్రగతి

- ప్రభుత్వవిప్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్



**కుప్పం, అక్టోబర్ 7 ప్రభాతవార్త**
దేశ ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో భారతదేశం ప్రగతిలో అప్రహితంగా ముందుకు దూసుకెళ్తోందని ప్రభుత్వవిప్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఎన్టీఆర్ విగ్రహం వద్ద జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రెండేళ్ల గుజరాత్ సిఎంగా, 12 ఏళ్లుగా దేశ ప్రధానిగా నరేంద్రమోడీ దేశానికి చేస్తున్న సేవలు మరువలేనివన్నారు. యుపిఎ పాలనలో ఆర్థికమాంద్యంతో కొట్టుమిట్టాడిన దేశాన్ని నేడు ఆర్థికంగా ప్రపంచంలో అగ్రదేశాల సరసన నిలిపారన్నారు. దేశ సమగ్రతకు, భ ద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. ప్రత్యర్థి పాకిస్తాన్ ఉ గ్రవాదులను సైన్యం సమర్థవంతంగా తిప్పికొటి ్టందన్నారు. అలాగే అయోధ్యలో రామమందిరం నిర్మాణంతో పాటు ముస్లిం మహిళల కోసం తలాక్‌ను వ్యతిరేకిస్తూ త్రిపుల్ తలాక్ చట్టం తెచ్చారన్నారు. మహిళల భద్రతకు పెద్దపీట వేస్తున్నారన్నారు. ప్రధాని మోడీ నేతృత్వంలో సిఎం చంద్రబాబునాయుడు, డిసిఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ రాష్ట్ర ప్రగతికి పాటుపడుతున్నారన్నారు. రాష్ట్రంలో కూటమి నేతలు కలిసికట్టుగా పనిచేసి రానున్న ఎన్నికల్లో విజయఢంకా మోగించాలని పిలుపునిచ్చారు. ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం మాట్లాడుతూ ప్రధాని మోడీ నేతృత్వంలో ఎన్డీయే ప్రభుత్వం సబ్‌కా సాత్ సబ్‌కా వికాస్, వికసిత్ భారత్ లక్ష్యాలతో ముందుకుసాగుతోందన్నారు. తన జీవితాన్ని దేశం కోసమే అనేలా పనిచేస్తున్న వ్యక్తి ప్రధాని మోడీ అన్నారు. కార్యక్రమంలో ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, పికెఎం ఉడా ఛైర్మన్ డాక్టర్ బిఆర్ సురేష్‌బాబు, సిఎం పిఎ శ్రీకాంత్, బిజెపి ఇన్‌చార్జ్ తులసినాథ్, జనసేన ఇన్‌చార్జ్ నరేష్, మున్సిపల్ టిడిపి అధ్యక్షుడు కాణిపాకం వెంకటేష్, ఏరియా ఆస్పత్రి వైస్‌ఛైర్మన్ భాగ్యలక్ష్మి త్రిలోక్, కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అదుపుతప్పి కారు బోల్తా.. ఒకరి మృతి

బైరెడ్డిపల్లి, అక్టోబర్ 7 ప్రభాతవార్త



మండలంలోని జాలారిపల్లి వద్ద ఓ కారు అదుపు తప్పి బోల్తా పడిన సం ఘటనలో ఓ వ్యక్తి మృతి చెందగా మరో నలుగురు గాయపడ్డారు. ఈసంఘటనకు సంబంధించి ఎస్సై చందనప్రియ తెలిపిన మేరకు వివరాలిలా.. తమిళనాడు రాష్ట్రం ఈరోడ్‌కు చెందిన తౌఫిక్, అబు, జగల్, దౌలత్, హనీఫాలు చిత్తూరు నగరంలో జరుగుతున్న ఇస్తిమాకు కారులో బయలుదేరారన్నారు. మార్గమధ్యంలో జాలారిపల్లి వద్ద వీరి కారు అదుపు తప్పి కాలువలో పడిందన్నారు. దీంతో డ్రైవర్ తౌఫీక్ మృతి చెందాడన్నారు. మరో నలుగురు గాయపడగా వారిని 108లో చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించామన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. కాగా సంఘటనా స్థలంలో ప్రజలు బారులు తీరారు.

## ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

- టిడిపి మండల అధ్యక్షుడు రాజగోపాల్



**కుప్పం, అక్టోబర్ 7 ప్రభాతవార్త**
సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాలతో త్వరలో జరిగే స్థానిక ఎన్నికల్లో పార్టీ శ్రేణులు గెలుపే లక్ష్యంగా పని చేయాలని టిడిపి మండల అధ్యక్షుడు రాజగోపాల్ కోరారు. బుధవారం మండలంలోని పిబినత్తం పంచాయతీలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి చర్యలు చేపట్టిందన్నారు. సిఎం చంద్రబాబునాయుడు సూపర్‌సిక్స్ హామీలు అమలు చేస్తున్నారన్నారు. రైతుల కోసం కృష్ణాజలాలు, యువతకు ఉపాధికై పరిశ్రమలు తెచ్చారన్నారు. ప్రజలకు ప్రభుత్వం చేస్తున్న మంచి వివరించి ఓట్లు అడగాలని కోరారు. సమావేశంలో సిఎం పిఎ శ్రీకాంత్, జిల్లా అధికార ప్రతినిధి సాంబశివం, కడ సభ్యుడు రామచంద్ర,కార్పోరేషన్ డైరెక్ట శరవణ,కాణిపాకం డైరెక్టర్ వసంతమ్మ, నేతలు పళని, రవి, శ్రీనివాసులు, శివకుమార్, సతీష్ పాల్గొన్నారు.

## వర్మికంపోస్ట్ తయారీపై శిక్షణ కార్యక్రమం

**కుప్పం, అక్టోబర్ 7 ప్రభాతవార్త**
మండలంలోని పంచాయతీ డెవలప్ మెంట్ అధికారులు, గ్రీన్ అంబాసి డర్లు, క్లాప్ మిత్రలకు బుధవారం మండలంలోని దాసేగానూరు ఎస్‌డ బ్ల్యుపిసి షెడ్ వద్ద వర్మి కంపోస్ట్ తయారీపై ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్వో నరసింహనాయుడు, ఎంపిడి ఓ రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ 2026 అక్టోబర్ 30కల్లా ప్రతి పంచాయతీలో కనీసం టన్ను వర్మి కంపోస్ట్ తయారు చేసేలా చూడాలని పిడిఒలను ఆదేశించారు. ప్రతి ఇంటినుంచి బిన్ బ్యాగ్ విధానం అమలు చేసి తడి,పొడి చెత్తలను ఇళ్ల వద్దనే వేరుచేసేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. గ్రామ పంచాయతీల్లో తడి చెత్తను వనరుగా మార్చడం, వర్మికంపోస్ట్ ఉత్పత్తి పెంచడం, ఇంటింటి బిన్ బ్యాగ్ విధానంఅ మలు చేయడంతో పాటు గ్రామాల్లో పారిశుద్ధ్యంకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా వర్మికంపోస్ట్ తయారీ, వినియోగం తదితరాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఒ శివశంకరయ్య పాల్గొన్నారు.

## ఘనంగా అంగన్‌వాడీ ఉత్సవం

**కుప్పం, అక్టోబర్ 7 ప్రభాతవార్త** మున్సిపల్ పరిధి 11వ క్లస్టర్ పరిధిలోని ఎన్టీఆర్ కాలనీ, ఇతర అంగన్‌వాడీ కేంద్రాల్లో బుధవారం అంగన్‌వాడీ ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర భంగా నేతలు మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలను మహిళలు, బాలింతలు, గర్భిణులు, బాలికలు సద్వినియోగం



చేసుకోవాలన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు పిల్లల ఆరోగ్యం, చదువుపై మరింత మక్కువ చూపాలని పేరొ ్కంటూ వారి సేవ లను అభినందించారు. అనంతరం వారిని ఘన ంగా సత్కరించారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జ్ కన్నన్, కౌన్సిలర్ వేలు, ఇన్‌చార్జ్ రవి, ఎఎంసి డైరెక్టర్ ఇర్ఫాన్, నేతలు బాబు, డికెపల్లి మణి, సత్యే ంద్రశేఖర్, నబీఉలా ్ల,తిరుమగళ్,సోమశేఖర్,వాసు, నాగభూషణం,ఉమాశంకర్,గని ఉల్లా, చంద్ర, దిలీప్ పాల్గొన్నారు.

## నిరాశ్రయులకు ఉచిత యునాని వైద్యశిబిరం

చిత్తూరురూరల్, అక్టోబరు 7 ప్రభాతవార్త:



చిత్తూరు నగరంలోని మెప్మా నగర పాలకసంస్థ ఆధ్వర్యంలో సపోర్టు సంస్థ నిర్వహిస్తున్న నిరాశ్రయుల వసతిగృహంలో నిరాశ్రయులకు మెరుగైన ఆరోగ్యసేవలు అందిం చేం దుకు ఆయుష్‌శాఖ ఉచిత యునాని వైద్యశిబిరంను ఏర్పాటుచేసారు. ఈ శిబిరంలో డా.జగదీష్ నిరాశ్రయుల వ్యక్తిగత ఆరోగ్యపరిస్థితులను పరిశీలించి వారి ఆహార నియమావళికి సంబంధించిన సూచనలను తెలియజేసారు. సపోర్టు సంస్థ అధ్యక్షులు జోసఫ్‌రాజు మాటా ్లడుతూ ప్రపంచ నిరాశ్రయుల దినోత్సవం కార్యక్రమంలో భాగంగా నిరాశ్రయుల ఆరోగ్యపరిరక్షణ కోసం వైద్యశిబిరంను నిర్వహించడం, డాక్టర్ జగదీష్, సిబ్బంది నిరాశ్రయుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపడం అభినందనీయమని పేర్కొన్నారు.వసతిగృహ సిబ్బంది ప్రమీల, శ్రీజ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## చిత్తూరులో నిర్ధేశిత ప్రదేశంలో మాత్రమే ధర్నాలు

- డిఎస్పీ వెంకట నారాయణ

చిత్తూరు, అక్టోబర్ 7 ప్రభాతవార్త:
చిత్తూరు నగర పరిధిలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలుగకుండా, ప్రజలకు అసౌకర్యం లేకుండా, ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడకుండా పక్కా చర్యలు తీసుకుంటున్నట్లు డిఎస్పీ వెంకట నారాయణ తెలిపారు. చిత్తూరు నగరంలో ఇకపై ధర్నాలు, నిరసనలు, ఇతర ఆందోళన కార్యక్రమాలు నిర్వహించదలచిన వారు గంగినేని చెరువు వద్ద గల అమ్మవారి ఆలయం ప్రక్కన పోలీసు శాఖ నిర్ధేశించి ప్రదేశంలో మాత్రమే నిర్వహించాలని ఆయన స్పష్టం చేశారు. డిఎస్పీ వెంకట నారాయణ బుధవారం వన్‌టౌన్ ఇన్స్‌పెక్టర్ చిన్నపెద్దయ్య, టుటౌన్ ఇన్స్‌పెక్టర్ మహ్మద్ హషం, మున్సిపల్ అధికారులతో కలిసి గంగినేని చెరువు వద్ద నిర్ధేశించిన ధర్నా నిర్వహించే ప్రదేశంను పరిశీలించారు. ఇకపై ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులు కలుగకుండా, ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజా సేవలకు ఎలాంటి అంతరాయం ఏర్పడకుండా ఏ ప్రభుత్వ కార్యాలయం ఎదుట ధర్నాలు, నిరసనలు, ఇతర ఆందోళన కార్యక్రమాలు నిర్వహించడానికి పోలీసు అనుమతి లేదని డిఎస్పీ వెంకట నారాయణ స్పష్టం చేశారు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించి అనుమతి లేని ప్రదేశాల్లో, ప్రభుత్వ కార్యాలయాల ఎదుట ధర్నాలు లేదా నిరసనలు నిర్వహించినట్లైతే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని డిఎస్పీ వెంకట నారాయణ హెచ్చరించారు.

## విబిజిరామ్‌జీలో లక్ష్యాలు చేరుకోవాలి



శాంతిపురం, అక్టోబర్ 7 ప్రభాతవార్త
మండలంలో అమలవుతున్న విబిజి రామ్‌జీ పథకంలో నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవాలని ఎంపిడిఒ ఎపి ఆర్ కుమార్ ఆదేశించారు. బుధ వారం మండలంలో జరుగుతున్న పనుల పురోగతిపై సిబ్బందితో సమీక్షించారు. మండలంలో 804మంది కూలీలతో 67 పనులు జరుగుతున్నాయన్నారు. గ్రామాల్లో ఇంకా కూలీల సంఖ్య, పనులు పెంచాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎపిఒ చిన్నరెడ్డెమ్మ, టిఏలు శ్రీనివాసులు, ధర్మలింగం, మునిరాజు, శంకరప్ప, ఎఫ్‌ఎలు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై అవగాహన సదస్సు



- మామిడి తోటలో పీఎండీఎస్ సాగు పరిశీలన

**పూతలపట్టు, అక్టోబర్ 7 ప్రభాతవార్త**
మండల పరిధిలోని వావిల్ తోట పంచాయతీలోని కండిగ గ్రామంలో ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ మేనేజర్ ప్రకృతి వ్యవసాయ అధికారి శివశంకర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మామిడి తోటలలో పీఎండీఎస్ పద్ధతిని అవలంబించడం ద్వారా భూసారం గణనీయంగా పెరుగుతుందని, నేలలో సూక్ష్మ జీవుల అభివృద్ధికి ఇది ఎంతో దోహదపడుతుందని రైతులకు వివరించారు. ప్రకృతి వ్యవసాయ విధానాలతో దీర్ఘకాలిక ప్రయోజనాలు కలుగుతాయని తెలిపారు గ్రామానికి చెందిన రైతు టీ. లోకనాథం నాయుడుకి చెందిన ఒక ఎకరం మామిడి తోటలో బీజామృతం ద్వారా విత్తన శుద్ధి చేసి, పీఎండీఎస్ సాగును క్షేత్రస్థాయిలో వేయించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎఫ్ఏ గురుప్రసాద్, ఎఫ్ఎంటీ పి. సుబ్రహ్మణ్యం, వీరితో పాటు హేమలత, లీల మేరీ, పావని, కే. కవిత, లావణ్య, ఎస్. కవిత, రెజీనా బి, టీ. కవిత, జ్యేష్ట తదితర ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, స్థానిక రైతులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పోలింగ్ కేంద్రాలు పరిశీలించిన ఎఎస్పీ

గుడుపల్లె, అక్టోబర్ 7 ప్రభాతవార్త



మండలంలో స్థానిక ఎన్నికలు నిర్వహించే పోలింగ్ కేంద్రాలను బుధవారం సాయంత్రం కుప్పం ఎఎస్పీ బి.హేమంత్ పరిశీలించారు. ఈసందర్భంగా పోలి ంగ్ కేంద్రాల వద్ద భద్రత ఏర్పాట్లు, ఓటర్లకు అందుబాటులో ఉన్న వసతులు, పోలింగ్ సిబ్బందికి అవసరమైన ఏర్పాట్లు, రాకపోకల మార్గాలు, వాహనాల పార్కింగ్ వంటి అంశాలు పరిశీలించారు. ఈసందర్భంగా ఎఎస్పీ మాట్లాడుతూ ప్రజలు ఎలాంటి భయాందోళనలు చెందకుండా స్వేచ్ఛగా, ప్రశాంతంగా తమ ఓటు హక్కు వినియోగించుకునేలా అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని, పోలీసు, సంబంధిత అధికారులకు సూచించారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు, శాంతిభద్రతల పరిరక్షణ, సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక నిఘా వ ంటి అంశాలపై చర్చించి తగు సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో రూరల్ సిఐ మల్లేష్ యాదవ్, ఎస్సై శ్రీనివాసులు, మండల పరిషత్ అధికారులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని ఎంపిడిఒకు వినతి

**శాంతిపురం,అక్టోబర్ 7 ప్రభాతవార్త**



మండలంలోని శివరాంపురం పంచాయతీలోని పలు గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించాలని ప్రజలు ఎంపిడిఒ ఎపిఆర్ కుమార్‌ను కోరారు. తాగునీరు, వీధిలైట్లు, డ్రైన్లు, సిసి రోడ్లు నిర్మించాలన్నారు. గట్టూరు గ్రామంలో డ్రైన్లు, వీధి దీపాలు, నంజంపేటలో పైపులను విస్తరిస్తామనిఎంపిడిఒ తెలిపారు. కార్యక్రమంలో పిడిఒ గిరిబాబు, ఆనందరెడ్డి, సదానందం, శేఖర్, భాస్కర్ శెట్టి, నారాయణస్వామి పాల్గొ న్నారు.

## రద్దీ ప్రాంతాల్లో అతివేగంగా వెళ్తే ఉపేక్షించేది లేదు

- సీఐ తిమ్మయ్య



**పూతలపట్టు, అక్టోబర్ 7, ప్రభాతవార్త**
మండలంలోని ప్రజలు ఎక్కువగా తిరిగే రద్దీ ప్రాంతాలు, బజార్లు, కాలనీలలో అతి వేగంగా వాహనాలు నడిపితే ఉపేక్షించేది లేదని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పూతలపట్టు సీఐ తిమ్మయ్య హెచ్చరించారు. జనసంద్రోహ ప్రాంతాలలో రాష్ డ్రైవింగ్ వల్ల అమాయక ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతున్న నేపథ్యంలో పూతలపట్టు పోలీస్ స్టేషన్ సిబ్బంది ఈ నిర్ణయం తీసుకుంది. ఈ సందర్భంగా సీఐ తిమ్మయ్య మాట్లాడుతూ రద్దీగా ఉండే ప్రాంతాలలోనూ కొంతమంది వాహనదారులు విపరీతమైన వేగంతో, అజాగ్రత్తగా వాహనాలు నడుపుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. దీనివల్ల వృద్ధులు, మహిళలు, చిన్నారులు రోడ్డుపై నడిచేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, పలుచోట్ల ప్రమాదాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యకు అడ్డుకట్ట వేసేందుకు రద్దీ ప్రదేశాలలో ప్రత్యేక పోలీసు నిఘా ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. అతి వేగం, రాష్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్‌లకు పాల్పడే వారి వాహనాలను తక్షణమే సీజ్ చేయడంతో పాటు కేసులు నమోదు చేస్తామని తెలిపారు. అంతేకాకుండా, నిబంధనలు మీరిన వారి డ్రైవింగ్ లైసెన్సులను రద్దు చేయడానికి అధికారులకు సిఫారసు చేస్తామని హెచ్చరించారు. మైనర్ పిల్లలకు వాహనాలు ఇచ్చే తల్లిదండ్రులపై కూడా చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ప్రజల ప్రాణాల రక్షణే తమ ప్రధాన ధ్యేయమని, వాహనదారులు అందరూ బాధ్యతగా వ్యవహరించి ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని సీఐ తిమ్మయ్య మండలం ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



## పెనుమూరులో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు చర్యలు

పెనుమూరు, అక్టోబర్ 7 ప్రభాతవార్త:



మండల కేంద్రం పెనుమూరులో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ఎస్ఐ శ్రీకాంత్ తన సిబ్బందితో బుధవారం శ్రీకారం చుట్టారు. స్థానిక బైపాస్ రోడ్డు, బస్టాండ్ కూడలి, సంతగేటు పరిసర ప్రాంతాల్లో ప్రధాన రహదారులపైనే దుకాణాలు పెట్టడం, వాహనాలను సైతం ఎక్కడ పడితే అక్కడ పార్కింగ్ చేస్తుండటం, బస్టాండ్ లోపల బస్సులు నిలపడానికి వీలే లేకుండా చిరు వ్యాపారులు, తోపుడు బండ్లు సైతం పెట్టడంతో ఇక్కడ ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడుతున్నది. ఈ క్రమంలో ఎస్ఐ శ్రీకాంత్ తన సిబ్బందితో కలిసి రహదారులపై వున్న దుకాణాలను తొలగించారు. అలాగే బస్టాండ్‌లో బస్సులు నిలవడానికి వీలుగా అక్కడ వున్న తోపుడు బండ్లను తొలగించి బస్సుల రాకపోకలకు చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీకాంత్ మాట్లాడుతూ సంత రోజైన బుధవారం దుకాణాలను రోడ్లపైన కాకుండా సంత గేటు లోపల ఏర్పాటు చేసుకోవాలన్నారు. సంత రోజు బస్సులు, కార్లు, ఇతర పెద్ద వాహనాలు బస్టాండ్ ప్రధాన రహదారుల మీద కాకుండా బైపాస్‌లో వెళ్ళాలని స్పష్టం చేశారు. అలాగే ప్రతి ఆదివారం, బుధవారం ఉదయం పూట నిర్వహించే మంసపు దుకాణాలను సైతం బస్టాండ్ ఆవరణలో రహదారులపై వుంచితే చర్యలు తీసుకుంటామన్నారు. మాంసపు దుకాణాలను సంత గేటుకు ఎదురుగా వున్న ఖాళీ స్థలంలో ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలకు విరుద్ధంగా రహదారులపై దుకాణాలు ఏర్పాటు చేసి వాహనాలను వుంచితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

## అభివృద్ధి..సంక్షేమాలు ప్రజలకు చెప్పాలి

- టిడిపి మండల అధ్యక్షుడు ఉదయ్‌కుమార్

**శాంతిపురం, అక్టోబర్ 7 ప్రభాతవార్త** సిఎం చంద్రబాబునాయుడు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాలను నేతలు, కార్యకర్తలు ప్రజలకు చెప్పాలని టిడ ిపి మండల అధ్యక్షుడు ఉదయ్ కు మార్ కోరారు. బుధవారం రాళ్లబూ దుగూరు, చిన్నారిదొడ్డి పంచాయతీల్లో జరిగిన సమావేశాల్లో ఆయన మాట్లాడారు. పార్టీలో నేతలు చిన్నపాటి విభేధాలు ఉంటే పక్కనపెట్టి స్థానిక ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపుకు పనిచేయాలన్నారు. సిఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్‌ల అధ్వర్యంలో రాష్ట్రంతో పాటు కుప్పం అభివృద్ధి దిశగా అడుగులు వేస్తోందన్నారు. సమావేశంలో కార్మిక బోర్డు సభ్యుడు విశ్వనాథనాయుడు, నేతలు గిరిధర్, మణి,రాజేంద్ర,చంద్ర, చలపతి, బసవరాజు, చలపతి, రు ద్రప్ప, నాగరాజు,మహిళా నేతలు పాల్గొన్నారు.

## కుప్పంలో కూటమినేతలచే సేవాజ్యోతి యాత్ర

**కుప్పం, అక్టోబర్ 7 ప్రభాతవార్త**



ప్రధాని నరేంద్రమోడీ రాజకీయ జీవితం పాతికేళ్లు పూర్తి అయిన సందర్భంగా కుప్పంలో బుధవారం కూటమి నేతలు, కార్యకర్తలు సేవా జ్యోతి యాత్ర పేరిట బైక్ ర్యాలీ నిర్వహించారు. స్థానిక చెరువు కట్టనుంచి మొదలైన ర్యాలీ ఎన్టీఆర్ విగ్రహం వరకు కొనసాగింది. ఈసందర్భంగా దివంగత డాక్టర్ బిఆర్ అంబేద్కర్, దివంగత ఎన్టీఆర్ విగ్రహాలకు నేతలు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమాల్లో ప్రభుత్వవిప్,ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, పికెఎం ఉడా ఛైర్మన్ డాక్టర్ బిఆర్ సురేష్‌బాబు, సిఎం పిఎ శ్రీకాంత్, బిజెపి ఇన్‌చార్జ్ తులసినాథ్, జనసేన ఇన్‌చార్జ్ నరేష్, మున్సిపల్ టిడిపి అధ్యక్షుడు కాణిపాకం వెంకటేష్, ఏరియా ఆస్పత్రి వైస్‌ఛైర్మన్ భాగ్యలక్ష్మి త్రిలోక్,తెలుగుయువత నియోజకవర్గ అధ ్యక్షుడు ప్రశాంత్, కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులకు రాయితీ ఉలవలు పంపిణీ

రామకుప్పం, అక్టోబర్ 7 ప్రభాత వార్తమండ లం లోని గొరివిమా కుల పల్లి ఆర్ఎస్‌కెలో బుధవారం పిఎసి ఎస్ ఛైర్మన్ మహ్మద్ రఫీ రైతులకు రాయితీ ఉలవ విత్తనాలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ప్రత్యా మ్నాయ పంటలసాగుపై మక్కువ చూపాలని కోరారు. కార్యక్రమంలో ప్రభాకర్ గౌడు, సోమప్ప, మహబూబ్ బాషా, దామోదర్, లోకేష్‌రెడ్డి, వెంకటరెడ్డి, వెంకటప్ప, సురేష్, సుగుణ పాల్గొన్నారు.



## కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన .

**చిట్వేలి, అక్టోబర్ 7 ప్రభాతవార్త:**



మండల కేంద్రమైన చిట్వేలిలో వైసిపి సీనియర్ నాయకులు, గ్రామ మాజీ సర్పంచ్ చౌడవరం ఉమామహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో పంచాయతీ కార్యాలయం వద్ద బుధవారం నిర్వహించిన ఉచిత నేత్రదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. కడప పట్టణానికి చెందిన పుష్పగిరి కంటి ఆసుపత్రి వారు సౌజన్యంతో నిర్వహించిన ఈ శిబిరానికి మండల వ్యాప్తంగా 130 మంది ప్రజలు ఈ సేవలను ఉపయోగించుకోన్నారు. కంటి అద్దాలను మందులను ఉచితంగా పంపిణీ చేశారు. చికిత్స కోసం 40 మందిని ఎంపిక చేయాగా; వీరిలో సిద్ధంగా ఉన్న 20 మందిని అదే రోజున ఆసుపత్రికి తరలించారు. మరో 20 మందిని రెండు రోజుల వ్యవధిలో ఆసుపత్రికి చేర్చి చికిత్స అందిస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఉమామహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఈ నేత్రదాన శిబిరానికి మండల పరిధిలోని అన్ని గ్రామాల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు రావడం, వారికి అవసరమైన సేవలను నేను అందించడం నా అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. మునుముందు ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో పుష్పగిరి ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది, పాల్గొన్నారు

## రామకుప్పంలో సిసిరోడ్ల నిర్మాణాలు చేపట్టాలి

రామకుప్పం, అక్టోబర్ 7 ప్రభాత వార్తరామకుప్పం మేజర్ పంచాయతీ గ్రామాల్లో సిసి రోడ్ల నిరా ్మణాలు చేపట్టాలని మాజీ ఎంపిపి ఆంజనే యరెడ్డి, యూనిట్ ఇన్‌చార్జ్ సీతా పతి పేర్కొన్నారు. బుధవారం



సా ్థనిక శ్రీ సుబ్రమణ్యస్వామి ఆల యం వద్ద రామకుప్పం,మణీంద్రం యూనిట్ పార్టీ సమావేశంలో వారు మాట్లాడారు. గ్రామాల్లో శునకాలతాకిడి అధికంగా ఉందని తగు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ప్రజలకు తాగునీటి కొరత లేకుండా చూడాలన్నారు. గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించాలన్నారు. సమావేశంలో నేతలు సలాంసాబ్, విజయ్‌రెడ్డి, పద్మనాభరెడ్డి, టివిరవి, జ్ఞానశేఖర్‌రెడ్డి, మంజునాథరెడ్డి, సుబ్రి, ఆదిల్, మంజునాథ్, నియాజ్, చాంద్‌బాషా, రమేష్, నిసార్ పాల్గొన్నారు.

## కూటమి అభ్యర్థుల గెలుపుకు పనిచేయాలి



## వైకాపా మాజీ సర్పంచ్‌తో సహా తెదేపాలో చేరిక

కుప్పం, అక్టోబర్ 7 ప్రభాతవార్త
రామకుప్పం మండలం రాజుపేటకు చెందిన వైకాపా మాజీ సర్పంచ్ నారాయణస్వామి, పంచాయతీ వైకాపా అధ్యక్షుడు కృష్ణప్పతో పాటు పద్నాలుగు కుటుంబాలు బుధవారం తెలుగుదేశం పార్టీలో చేరాయి. కుప్పం తెదేపా కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. పార్టీలో చేరిన వారికి ప్రభుత్వవిప్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, పికెఎం ఉడా ఛైర్మన్ డాక్టర్ బిఆర్ సురేష్‌బాబు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం చంద్రబాబునాయుడు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాలను చూసి తాము తెదేపాలో చేరినట్లు తెలిపారు.

## అంగన్వాడీ కేంద్రాల ద్వారా...గర్భిణీ స్త్రీలకు సంక్షేమ ఫలాలు



సూళ్లూరుపేట, అక్టోబర్ 7 ప్రభాతవార్త: అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రతి ఒక్క గర్భిణీ స్త్రీకి ప్రభుత్వం ద్వారా అందించే సంక్షేమ ఫలాల ద్వారా కలిగే ఉపయోగాలను ప్రతి ఒక్కరికి అందేలా పర్యవేక్షిస్తామని ఐసిడిఎస్ సిడిపిఓ జ్యోతి కిరణ్ అన్నారు. దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న అంగన్వాడీ ఉత్సవ్ -సేవా సంకల్ప్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా స్థానిక బాపూజీ కాలనీలోని బుధవారం అంగన్వాడీ కేంద్రంలో ప్రోత్సాహక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా అంగన్వాడీ టీచర్లను శాలువాలతో సత్కరించి, బహుమతులను అందజేశారు. అనంతరం చిన్నారులకు ఆటవ స్తువులను, గర్భిణీ స్త్రీలకు పౌష్టిక ఆహార కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న వివిధ సంక్షేమ పథకాలు, సేవల గురించి వారికి వివరించారు. ఐసిడిఎస్, సిడిపిఓ జ్యోతి కిరణ్ వివరించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు అందుతున్న సేవలను, గర్భిణీ స్త్రీలు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ కన్వీనర్ తాటిపర్తి ఆదినారాయణ రెడ్డి, జిల్లా కార్యదర్శి బెజవాడ విజయమ్మ, సూరిబాబు, మాజీ పట్టణ అధ్యక్షులు నూతలపాటి శ్రీనివాస్, గంగోరు వాసు, కుమార్ గౌడ్, అత్తిరాల కిరణ్ కుమార్, గన్నవరం మునిరత్నం, కన్నా గుర్రప్ప, తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే స్టేషన్‌లో మౌలిక సదుపాయాలు కల్పించండి

సూళ్లూరుపేట, అక్టోబర్ 7 ప్రభాతవార్త: రైల్వేస్టేషన్లో మౌలిక సదుపాయాలను కల్పించాలని కోరుతూ సూళ్లూరుపేట రోడ్స్ అండ్ రైల్వే యూజర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దక్షిణ రైల్వే జనరల్ మేనేజర్ యు.సుబ్బారావుకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రైల్వే యూజర్స్ అసోసియేషన్ వారు. ప్లాట్ ఫామ్‌లపై డిజిటల్లైటింగ్ బోర్డులు లేకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులకు గురి అవుతున్నారని వారు తెలిపారు. అలాగే రైల్వే స్టేషన్‌లో అపరిశుభ్రత వాతావరణం నెలకొని ఉందని తెలిపారు. మంచినీటి సరఫరా కూడా నిరంతరం చేయకుండా అప్పుడప్పుడు నీటిని వదలడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రైల్వే స్టేషన్‌లో ఉన్న లిఫ్టులుకూడా సక్రమంగా పనిచేయడం లేదని చెప్పారు. తూర్పు వైపున నిర్మించిన అదనపు టికెట్ కౌంటర్‌ను లాంఛనంగా ప్రారంభించిన అది ఉపయోగంలో లేకపోవడంతో అటువైపు నుంచి వచ్చే ప్రయాణికులు టిక్కెట్ల కోసం రైల్వే లైన్లను దాటే ప్రయత్నంలో ప్రమాదాలకు గురవుతున్నారని తెలిపారు. కోట్లాది రూపాయలతో రైల్వే స్టేషన్‌ను ఆధునికరించినప్పటికీ మెయింటెనెన్స్ సరిగా లేక స్టేషన్ ఆవరణం అస్తవ్యస్తంగా తయారైందని రైల్వే యూజర్స్ అసోసియేషన్ వారు జనరల్ మేనేజర్‌కు వినతి చేశారు. అలాగే సూళ్లూరుపేటలో కొన్ని ఎక్స్ ప్రెస్ రైళ్లను నిలుపుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎందుకు స్పందించిన జనరల్ మేనేజర్ సుబ్బారావు సమస్యలన్నింటిని పరిశీలించి తగు చర్యలను చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైల్వే యూజర్స్ అసోసియేషన్‌కు చెందిన కే.సుబ్రహ్మణ్యం, వి శివారెడ్డి, శ్రీపతి రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యకరమైన బాల్యంతో ఆరోగ్య సమాజ నిర్మాణం

**- బాల్య వివాహాలు, టీనేజ్ గర్భధారణల నివారణకు సమన్వయంతో పటిష్ట చర్యలు- కలెక్టర్ సుమిత్‌కుమార్, ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడులు**



చిత్తూరు, అక్టోబర్ 7 ప్రభాతవార్త: ఆరోగ్యకరమైన బాల్యంతో ఆరోగ్య సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు నడుం బిగించాలని కలెక్టర్ సుమిత్‌కుమార్, ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడులు పిలుపునిచ్చారు. జడ్పీ సమావేశభవనంలో బుధవారం స్త్రీ శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 9 నుండి అక్టోబర్ 8వ తేదీ వరకు నిర్వహిస్తున్న 9వ జాతీయ పోషకాహార మాసం–2026 కార్యక్రమాల అమలుపై జరిగిన సమావేశంలో కలెక్టర్ సుమిత్‌కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు, ముడా చైర్‌పర్సన్ కటారి హేమలత, ఐసిడిఎస్ ఇన్‌ఛార్జ్ పిడి సునీతకుమారి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ సుమిత్‌కుమార్, ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడులు మాట్లాడుతూ బాల్య వివాహాలు, టీనేజ్ గర్భధారణలు పరస్పరం అనుసంధానమైన సమస్యలని, ఇవి బాలికల ఆరోగ్యం, పోషణ, విద్యతో పాటు వారి భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతాయన్నారు. బాల్య వివాహాల నివారణకు చట్టపరంగా నిర్దేశించిన బాధ్యతలను ప్రతి అధికారి స్పష్టంగా అర్థం చేసుకుని అమలు చేయాలన్నారు. జిల్లా స్థాయిలో కలెక్టర్, మండల స్థాయిలో సిడిపిఒలు, తహసిల్దార్లు, ఎంపిడిఒలు, మండల విద్యాశాఖ అధికారులు తదితరులు బాల్య వివాహాల నివారణలో నిర్దిష్ట బాధ్యతలు వున్నాయన్నారు. గ్రామ స్థాయిలో ఆశా కార్యకర్తలు, ఎఎన్ఎంలు, ఎంఎస్‌కెలు, స్వయం సహాయక సంఘాల సభ్యులు తదితరులు అప్రమత్తంగా వుండి బాల్య వివాహాల సమాచారాన్ని వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి లక్ష్మీనారాయణ, ఎస్ఎస్ఎ పిఓ వెంకటరమణ, డిఎంహెచ్ఓ డాక్టర్ నాగ శశిభూషణ్‌రెడ్డి, డిఆర్‌డిఎ పిడి శ్రీదేవి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా వుండండి

**పార్టీ శ్రేణులకు రోజా పిలుపు**



పుత్తూరు(నగరి), అక్టోబరు 7 ప్రభాతవార్త : రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసిపి సత్తా చాటేందుకు నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా వుండాలని పర్యాటక శాఖ మాజీ మంత్రి ఆర్.కె.రోజా పిలుపునిచ్చారు. నగరి రూరల్ మండలంలోని అన్ని పంచాయతీల నాయకులు, కార్యకర్తలతో బుధవారం నగరి పట్టణంలోని మాజీ మంత్రి కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి క్యాడర్‌కు దిశా, నిర్దేశం చేశారు. పార్టీ శ్రేణులంతా సమన్వయంతో పనిచేయాలని, ప్రతి పంచాయతీలో పార్టీని బలోపేతం చేయాలని సూచించారు. గ్రామ స్థాయిలో ప్రజలతో మమేకమై పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలన్నారు. ప్రతి నాయకుడు, కార్యకర్త బాధ్యతతో పనిచేయాలన్నారు. అనంతరం నాయకులు, కార్యకర్తలకు గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు. సమావేశంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తిరుపతికి ధీటుగా పద్మానగర్ అభివృద్ధి

**ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి చొరవతో మౌలిక వసతులకు పెద్దపీట**



రేణిగుంట, అక్టోబరు 7 ప్రభాతవార్త: రేణిగుంట మండలం జి.పాలెం పంచాయతీ పరిధిలోని పద్మానగర్ అభివృద్ధి దిశగా వేగంగా పరుగులు తీస్తోంది. స్థానిక ప్రజల మౌలిక వసతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి చొరవతో పలు అభివృద్ధి పనులు చేపడుతున్నామని జి.పాలెం టీడీపీ ఇన్‌చార్జి, పార్టీ సీనియర్ నాయకుడు రాజశేఖర్ రెడ్డి తెలిపారు. పద్మానగర్‌ను తిరుపతికి ఏమాత్రం తీసిపోని విధంగా అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో రోడ్లు, విద్యుత్, వైద్య, విద్యా తదితర మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. పద్మానగర్‌లో సుమారు రూ.40 నుంచి రూ.45 లక్షల వ్యయంతో దాదాపు కిలోమీటరు మేర పది వీధుల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి బుధవారం భూమిపూజ నిర్వహించారు. కార్యక్రమానికి తిరుపతి టీడీపీ పార్లమెంటు ఉపాధ్యక్షుడు చెర్లోపల్లి సుబ్రహ్మణ్యం రెడ్డి, రేణిగుంట టీడీపీ మండల అధ్యక్షుడు ముని చంద్రారెడ్డి, రేణిగుంట ఎంపీడీవో, జి.పాలెం ప్రత్యేక అధికారి రవిచంద్ర, పంచాయతీ కార్యదర్శి సుబ్బారెడ్డి తదితరులు హాజరయ్యారు. భూమిపూజ అనంతరం స్థానిక ప్రజలతో నాయకులు, అధికారులు మాట్లాడుతూ పద్మానగర్‌లో మౌలిక వసతులను దశలవారీగా మెరుగు పరుస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ప్రత్యేక చొరవతో ఇప్పటికే పలు అభివృద్ధి పనులకు కార్యాచరణ చేపట్టినట్లు పేర్కొన్నారు. పద్మానగర్‌లో నిర్మిస్తున్న వెల్‌నెస్ సెంటర్ పనులు దాదాపు పూర్తయ్యాయని, త్వరలో ప్రజలకు అందుబాటులోకి వస్తుందని తెలిపారు. అదేవిధంగా 24 గంటల విద్యుత్ సరఫరాకు అవసరమైన ప్రత్యేక విద్యుత్ లైన్ పనులు వేగంగా కొనసాగుతు న్నాయని, త్వరలో అంగన్‌వాడీ కేంద్రం కూడా ప్రారంభం కానుందని చెప్పారు. పద్మానగర్‌ను అభివృద్ధి చేసి అక్కడి ప్రజలకు మెరుగైన జీవన సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి కృషి చేస్తున్నారని రాజశేఖర్ రెడ్డి తెలిపారు.

## నవరాత్రి బ్రహ్మోత్సవాలకు క్షేత్రస్థాయి తనిఖీలు



తిరుమల,అక్టోబర్ 7ప్రభాతవార్తప్రతినిధి: శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా పెద్ద సంఖ్యలో తరలివచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పటిష్టమైన భద్రత, ప్రశాంత ఏర్పాట్లుపై పోలీస్,విజిలెన్స్ అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. బుధవారం సాయంత్రం తిరుమలలో తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, టిటిడి సివిఎస్ఓ కె.వి. మురళీకృష్ణ, తిరుమల అదనపు ఎస్పీ ఐ రామకృష్ణ ,డిఎస్పీ విజయశేఖర్, విఎస్ఓ సురేంద్ర, సిఐలు, విజిలెన్స్ అధికారులతో కలసి పర్యటించారు. శ్రీవారి ఆలయం పరిసరాలు, నాలుగు మాడ వీధులు, భక్తుల గ్యాలరీలు, ఔటర్ రింగ్ రోడ్, అలిపిరి టోల్‌గేట్ తదితర కీలక ప్రాంతాలను పరిశీలించారు. ఆయా ప్రాంతాల్లో భక్తుల రాకపోకలు, వాహనాల కదలికలు, రద్దీ నియంత్రణ, పార్కింగ్ సామర్థం, భద్రతా పర్యవేక్షణ తదితర అంశాలను పరిశీలించి, అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. వాహనాల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా పార్కింగ్ నిర్వహణ చేపట్టాలని సూచించారు. రద్దీకి అనుగుణంగా వాహనాలను క్రమబద్ధీకరించడం, అవసరమైన చోట్ల డైవర్షన్లు, బ్యారికేడింగ్, మార్గదర్శక సిబ్బందిని ఏర్పాటు చేయడం ద్వారా ట్రాఫిక్‌ను సజావుగా నిర్వహించాలని ఆదేశించారు. భక్తులు పోలీసు, టీటీడీ సిబ్బంది సూచనలను పాటిస్తూ కేటాయించిన మార్గాలు, పార్కింగ్ ప్రాంతాలను మాత్రమే వినియోగించాలని, రద్దీ ప్రాంతాల్లో క్రమశిక్షణ పాటించి భద్రతా ఏర్పాట్లకు సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

## బాధితుల బ్యాంకు ఖాతాల్లోకి పరిహారం నగదు జమ

**- మాట నిలబెట్టుకున్న కలెక్టర్**

సత్యవేడు, అక్టోబరు 7 ప్రభాతవార్త: జిల్లాకలెక్టర్ వెంకటేశ్వర్ ఇచ్చిన హామీ మేరకు పరిహారపు నగదును టిల్ బాధిత కుటుంబాల వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేశారు. శ్రీసిటీపరిధిలోని టిల్ హెల్త్‌కేర్ పరిశ్రమలోఈ నెల 3న జరిగిన బాయిలర్ పేలుడు ఘటనలోచిన్న మస్తాన్(చెరివి), వాసు(తడ), మోహన్(నాయుడుకుప్పం), రమేష్(మాధరపాకం), గౌరబ్‌రాయి(బెంగాల్) మృతి చెందిన విషయం తెలిసిందే. జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, శ్రీసిటీ ఎండీ రవీంద్ర సన్నారెడ్డి ప్రమాద విషయం తెలిసిన వెంటనే స్పందించి అన్ని రకాల చర్యలు చేపట్టడం, మృతి చెందిన వారి దహన సంస్కారాలకు యుద్ధ ప్రాతిపదికన ఆర్థిక సహాయం చేయడం కూడా జరిగింది. వెను వెంటనే బాధిత కుటుంబ సభ్యులను సమావేశపరిచే వారి సాధక బాధలను స్వయంగా తెలుసుకుని వారికి ఇవ్వనున్న పరిహారం వివరాలను వెల్లడించారు. ఇందులో మొదటిగా ఒక్కో కుటుంబానికి 50 లక్షలు చొప్పున పరిహారం అందిస్తామని, ఈ నగదు బుధవారం లోపు వారి వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామని జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ హామీ ఇచ్చారు. ఆ మాట ప్రకారం ఈ పరిహారపు సొమ్ము జమ చేశారు. ఈ నగదును తమ కుటుంబాలు, పిల్లల ఉన్నతికి సద్వినియోగం చేసుకుని ముందుకు సాగాలని అధికారులు సూచించారు.

## పార్క్ అప్రోచ్ రోడ్ భూసేకరణపై అధికారుల దృష్టి

**- రైతుల నుంచి అభిప్రాయ సేకరణ**



పూతలపట్టు, అక్టోబర్ 7 ప్రభాతవార్త: మండలంలోని పీ. కొత్తకోట గ్రామం వద్ద ఏర్పాటు చేయనున్న ఏపీఐఐసీ ఎంఎస్ఎంఈ పార్క్‌కు రాకపోకలు సులభతరం చేసేందుకు చేపట్టిన అప్రోచ్ రోడ్ నిర్మాణ పనులను వేగవంతం చేయడంలో భాగంగా, రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించారు. చిత్తూరు జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ (ఐఏఎస్), చిత్తూరు రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్‌డీఓ) శ్రీనివాసులు, పూతలపట్టు తహసీల్దార్ ఉదయ్ సంతోష్, రెవెన్యూ సిబ్బంది బుధవారం పీ. కొత్తకోటలో పర్యటించారు. ఈ సందర్భంగా రోడ్డు నిర్మాణానికి అవసరమైన భూసేకరణ ప్రక్రియపై ఆ ప్రాంతంలోని రైతులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. రోడ్డు మార్గంకి భూములు కోల్పోతున్న రైతులను కలిసి, భూసేకరణ ప్రక్రియకు సహకరించాలని అధికారులు కోరారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం భూములు ఇస్తున్న రైతులకు తగిన నష్టపరిహారం చెల్లించనున్నట్లు జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ రైతులకు భరోసా నిచ్చారు రైతుల అభ్యంతరాలు, సమస్యలను ఓపికగా ఆలకించి, వారికి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇవ్వడంతో రైతులు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. భూసేకరణ పరిశీలన అనంతరం, అధికారులు పూతలపట్టు ప్రాంతంలోని రైస్ గోడౌన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. గోడౌన్‌లో నిల్వ ఉంచిన ధాన్యం నిల్వలు, రికార్డులను పరిశీలించి, భద్రతా ప్రమాణాలు, ఇతర ఏర్పాట్లపై సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమం మండల రెవెన్యూ అధికారులు, సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వరదయ్యపాలెంలో బీజేపీ మండల స్థాయి సమావేశం

**- మోడీ సేవా పక్షోత్సవం స్థానిక సంస్థల ఎన్నికలపై కీలక చర్చ**



వరదయ్యపాలెం, అక్టోబర్ 7 ప్రభాతవార్త: భారతీయ జనతా పార్టీ వరదయ్యపాలెం మండల స్థాయి ముఖ్య సమావేశం బుధవారం కెబిజి కళ్యాణ మండపం, వరదయ్యపాలెంలో నిర్వహించారు. ఈ సమావేశానికి మండల అధ్యక్షులు కె. దిలీప్ రాయల్. అధ్యక్షతన జరగగా, మండలంలోని సీనియర్ నాయకులు, జిల్లా, రాష్ట్ర, మండల స్థాయి పదాధికారులు, కార్యకర్తలు, మహిళా మోర్చా నాయకురాళ్లు హాజరయ్యారు. దేశ ప్రధాని, ప్రపంచ నాయకుడు నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 17 వరకు నెల రోజుల పాటు నిర్వహించాల్సిన సేవా పక్షోత్సవం కార్యక్రమాలపై సుదీర్ఘంగా చర్చించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో వరదయ్యపాలెం మండలంలో బీజేపీ జెండా ఎగరవేయాలని, ప్రతి పంచాయతీలో పార్టీని బలోపేతం చేయాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా చిత్తూరు జిల్లా, కిసాన్ మోర్చా ఇంచార్జ్, సద్దులయ్య, జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ వేలూరు పురుషోత్తం, జిల్లా ప్రధాన కార్యదర్శి సత్యవేడు మునికృష్ణయ్య, సీనియర్ నాయకురాలు శుభ రత్నమ్మ వారు మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటుతామని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా ఓబీసీ మోర్చా కమ్యూనిటీ ఇంచార్జ్, వాసు రెడ్డి, మండల మాజీ యువమోర్చా, అధ్యక్షులు బోర్ర మధు, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు, శ్రీనివాసులు, సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి, గోపి, వెంకటయ్య, సాయిరాం, తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులను పరిశీలించిన కమిషనర్



**తిరుపతి కార్పొరేషన్, అక్టోబర్ 7 ప్రభాతవార్త:** తిరుపతి నగరంలోని పలు ప్రాంతాల్లో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.జయకృష్ణ బుధవారం ఉదయం ఆకస్మికంగా పరిశీలించారు. కృష్ణాపురం ఠానా, చింతకాయల వీధి, రామచంద్ర పుష్కరిణి, నిమ్మకాయల వీధి, గాంధీ రోడ్డు తదితర ప్రాంతాల్లో పర్యటించారు. మురుగు కాలువల పరిస్థితి, చెత్త సేకరణ, రోడ్ల పరిశుభ్రతను స్వయంగా పరిశీలించారు. పారిశుద్ధ్య పనుల్లో ఎక్కడా నిరక్ష్యం వహించవద్దని, నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా పని చేయాలని సిబ్బందికి సూచించారు. చెత్తను రోడ్లపై వేయకుండా చూడాలని, నిత్యం పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. ఈ పర్యటనలో కమిషనర్ వెంట హెల్త్ ఆఫీసర్ యువ అన్వేష్, శానిటేషన్ సూపర్వైజర్లు చెంచయ్య, సుమతి మరియు సిబ్బంది ఉన్నారు.

# సూళ్ళూరుపేట డివిజన్

## ఎన్నికల స్ట్రాంగ్ రూమ్ పరిశీలన



సూళ్లూరుపేట, అక్టోబర్ 7 ప్రభాతవార్త: మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ హాల్, రిసెప్షన్, డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను ఎంపిక చేసేందుకు స్థానిక జూనియర్ కళాశాల గదులను బుధవారం పరిశీలించారు. మున్సిపల్ కమిషనర్ కె.చిన్నయ్య, ఎస్సై జి.అజయ్‌కుమార్ జూనియర్ కళాశాలలోని గదులతో పాటు ప్రాంగణాన్ని పరిశీలించి భద్రతపరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఈ శ్రీనివాసరావు, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ ఎన్. బాలసుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

## పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం



తడ,అక్టోబరు 7 ప్రభాతవార్త: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాలతో సూళ్లూరుపేట స్త్రీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో తడ మండలం కొత్త కుప్పం అంగన్వాడీ కేంద్రంలో 9వ జాతీయ పోషణ మహోత్సవం కార్యక్రమం అంగన్వాడి సూపర్వైజర్ లక్ష్మీనారాయణమ్మ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ వారు మాట్లాడుతూ దినసరి ఆహారంలో ప్రోటీన్స్ విటమిన్స్ కార్బోహైడ్రేట్స్ మినరల్స్ కలిగి ఉన్న పండ్లు పాలు ఆకుకూరలు చిరుధాన్యాలు సమపాళ్లల్లో ఆహారంగా తీసుకోవాలని ఆహారంతోపాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని గర్భవతులకు బాలింతలకు చిన్నపిల్లల తల్లులకు సూచించారు. అధిక పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవడం వల్ల సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చునని అదే విధంగా అంగన్వాడి కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## సేవా కార్యక్రమాలకు చిరునామా కామిరెడ్డి!



తడ,అక్టోబరు 7 ప్రభాతవార్త: వృత్తిరీత్యా ఖండాంతరాలు దాటిన అనునిత్యం పుట్టి పెరిగిన ఊరికి తన కుటుంబాన్ని తనను అభిమానించే స్థానిక ప్రజలకు శ్రేయోభిలాషులకు సేవ చేయాలని తపన తన సంపాదనలో కొంత భాగం ఆధ్యాత్మిక కార్యక్రమాలకు సేవా కార్యక్రమాలకు విద్యార్థులను విద్యలో ప్రోత్సహించేందుకు అదేవిధంగా ప్రతి ఏడాది క్రీడా పోటీలు నిర్వహించడం ఇలా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పేదల సేవకు చిరునామాగా కె.ఆర్. ఆర్ (కామిరెడ్డి రమణారెడ్డి) మారారు. తడ మండలం ఎన్.ఎమ్ కండ్రిగ గ్రామానికి చెందిన స్వర్గీయ కామిరెడ్డి దశరథరామిరెడ్డి కుమారుడు కామిరెడ్డి రమణారెడ్డి వృత్తిరీత్యా ఇతర దేశాలలో స్థిరపడినప్పటికీ అనునిత్యం తన పుట్టి పెరిగిన గ్రామానికి సేవ చేయాలనే తపనతో ప్రతి ఏడాది ఆధ్యాత్మిక కార్యక్రమాలు విద్యలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు పోత్సాహాలు అదేవిధంగా ప్రతి ఏడాది క్రీడలను ప్రోత్సహించేందుకు క్రీడా కార్యక్రమాలు లా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ స్థానిక ప్రజలు ప్రశంసలు పొందుతున్నారు.

## ఏర్పేడులో 69 లక్షలతో సైన్స్ ల్యాబ్ ప్రారంభం



ఏర్పేడు అక్టోబర్ 7 ప్రభాతవార్త: ఏర్పేడు మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్‌లో రూ.69లక్షలతో నూతనంగా నిర్మించిన విజ్ఞాన శాస్త్ర ప్రయోగశాల భవనాన్ని బుధవారం శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. మండల టీడీపీ అధ్యక్షులు పేరం నాగరాజ నాయుడు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తి పెంపొందించేందుకు, ప్రయోగాత్మక విద్యను అందించేందుకు ఈ ల్యాబ్ ఎంతో ఉపయోగపడుతుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పేరం ధనంజయులు నాయుడు, శివశంకర్ రెడ్డి, ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ చైర్మన్ రెడ్డివారిగురవారెడ్డి, గాలి కృష్ణవేణి, మోహన్ నాయుడు, బత్తల గిరి నాయుడు, సూరి నాయుడు, ఎంఆర్వో రాజశేఖర్, రాఘవేంద్ర, గుణా యాదవ్, బాబు నాయుడు, కేశినేని సుబ్రహ్మణ్యం, రాచేటి సుబ్రహ్మణ్యం, చంద్రశేఖర్ నాయుడు, మునిరెడ్డి, కేకే రమణ, కాంట్రాక్టర్ బాలాజీ, బి. మునిరాజ యాదవ్, నారాయణ, చంద్ర, సురేష్, నరసింహులు, శీను, నరసింహులు నాయుడు, సుధాకర్ రెడ్డి, సదాశంకర్, వై. మనోహర్ నాయుడు, అధికారులు మరియు మండల కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మీసేవలో నిలిచిన సేవలను పునరుద్ధరించండి



శ్రీకాళహస్తి అక్టోబర్ 7 ప్రభాతవార్త: మీసేవ, ఏపీ సేవ పోర్టళ్లలో నిలిపివేసిన సేవలను వెంటనే పునరుద్ధరించాలని కోరుతూ మీసేవ నిర్వాహకుల సమైక్య సంక్షేమ సంఘం శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి వినతిపత్రం బుధవారం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కులం, ఆదాయ ధృవీకరణ పత్రాల రీఇష్యూ, పట్టాదార్ పాస్ బుక్ రీప్రింట్, వాటర్ టాక్స్ మరియు సీడీఎంఏ (జనన/మరణ) సేవలను ప్రభుత్వం నిలిపివేయడంపై సంఘం ఆందోళన వ్యక్తం చేసింది. ఈ సేవలను పునరుద్ధరించేలా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని ఎమ్మెల్యేను కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో స్మార్ట్ ఫోన్లు, సాంకేతిక పరిజ్ఞానం లేని సామాన్య ప్రజలు అపరిచిత ఆన్ లైన్ లింకుల ద్వారా సైబర్ మోసాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రీ ఇష్యూ సేవలు నిలిచిపోవడంతో ప్రధాన ఆదాయం కోల్పోయి వేలాది మీసేవ నిర్వాహక కుటుంబాలు రోడ్డున పడ్డాయన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని శ్రీకాళహస్తి, తొట్టంబేడు, ఏర్పేడు, రేణిగుంట మండలాల మీసేవ నిర్వాహకులు పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

I, **Shaik Mohboob Shareef** (Old Name), S/o late Masthan Saheb/at D.No.1-54, Udamalapadu Village, Akurthy post, Srikalahasti Mandal TirupatiDt-517536,AP, here by declare that I have changed my name to **SHAIK MAHABOOB SHAREEF** (New Name)

**కేంద్రీయ విద్యాలయం, భైరుగానిపల్లె**

**పెరియార్ భవన్, శ్రీనివాస వనం, ద్రావిడియన్ యూనివర్సిటీ క్యాంపస్, కుప్పం - 517426, చిత్తూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్**

**కాంట్రాక్టు ప్రాతిపదికన ఉపాధ్యాయులు మరియు సిబ్బంది నియామకానికి**
**వాక్‌ఇన్ ఇంటర్వ్యూ తేది : 13.10.2026**

కుప్పంలోని ద్రావిడియన్ యూనివర్సిటీ క్యాంపస్‌లోని పెరియార్ భవన్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన కేంద్రీయ విద్యాలయంలో కింది పోస్టులకు కాంట్రాక్టు ప్రాతిపదికన నియామకం కోసం అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానించబడుతున్నాయి.

1. **బాలవాటిక ఉపాధ్యాయులు** (Balavatika Teacher)
2. **ప్రాథమిక ఉపాధ్యాయులు** (PRT)
3. **సంగీత ఉపాధ్యాయులు** (PRT-Music)
4. **D.E.O.** 5.**నర్సు**

**వాక్‌ఇన్ ఇంటర్వ్యూ తేదీ: 13.10.2026**
వేదిక: కేంద్రీయ విద్యాలయం, భైరుగానిపల్లె, పెరియార్ భవన్, ద్రావిడియన్ యూనివర్సిటీ క్యాంపస్, కుప్పం.
ముఖ్య సూచనలు : TA/DA చెల్లించబడదు. వయోపరిమితి: 18–65 సంవత్సరాలు.
అర్హత కలిగిన అభ్యర్థులు అసలు ధ్రువపత్రాలతో పాటు వాటి జిరాక్స్ ప్రతులను తీసుకుని ఇంటర్వ్యూకు హాజరు కావాలి.అర్హతలు,ఇతర వివరాల కోసం సంప్రదించండి:

**ప్రిన్సిపాల్**
**కేంద్రీయ విద్యాలయం, భైరుగానిపల్లె**
**9476007488, 7036379747**
kvbairuganipalle gmail.com

# శ్రీకాళహస్తి డివిజన్

## రీసర్వే పనుల్లో వేగం పెంచండి: జెసి



ఏర్పేడు, అక్టోబర్ 7 (ప్రభాతవార్త): రైతుల సమస్యల పరిష్కారానికి రైతులకు గతంలో జరిగిన అన్యాయాన్ని న్యాయం చేయటానికి ప్రభుత్వం ఆదేశించిన రీసర్వే పారదర్శకతతో వేగవంతంగా పనులు చేయాలని జాయింట్ కలెక్టర్ గోవిందరావు సర్వే విభాగానికి ఆదేశించారు. బుధవారం ఆయన మండలంలోని పలు గ్రామాల్లో జరుగుతున్న రీసర్వే పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం, రికార్డుల్లో పారదర్శకత లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రీసర్వే పనుల్లో నిర్లక్ష్యం వీడి వేగం పెంచాలని జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు అధికారులను ఆదేశించారు. ఏర్పేడు మండలంలోని కొబాక,మన్నసముద్రం గ్రామాల్లో జరుగుతున్న రీసర్వే గ్రౌండ్ ట్రూథింగ్ పనులను ఆయన బుధవారం ఆకస్మికంగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. శ్రీకాళహస్తి ఆర్డీవో బాను ప్రకాష్‌రెడ్డితో కలిసి పొలాల్లోకి వెళ్లి మాన్యువల్ సర్వే, ఫీల్డ్ లెవల్ వెరిఫికేషన్ తీరును స్వయంగా పరిశీలించారు. సర్వే జరుగుతున్న తీరుపై రైతులతో నేరుగా మాట్లాడిన జాయింట్ కలెక్టర్, వారి సందేహాలను, అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. రైతులు చెప్పిన సమస్యలను అక్కడికక్కడే అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని ఆదేశించారు. ఈ పర్యటనలో సర్వే శాఖ ఏడీ, ఏర్పేడు ఎమ్మార్వో, జిల్లా తనిఖీ అధికారులు, మండల సర్వేయర్లు, వీఆర్వోలు, క్షేత్రస్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శులకు ప్రత్యేక శిక్షణ



శ్రీకాళహస్తి రూరల్, అక్టోబర్ 7 (ప్రభాతవార్త): గ్రామాలను చెత్త రహితంగా మార్చి, వ్యర్థాల నుంచి సేంద్రియ ఎరువు తయారు చేసేందుకు శ్రీకాళహస్తి మండల అధికార యంత్రాంగం కసరత్తు ప్రారంభించింది. శ్రీకాళహస్తి మండలం లోని రాచగున్నేరి గ్రామ పంచాయతీలో బుధవారం పంచాయతీ కార్యదర్శులకు, హరిత రాయబారులకు ఒకరోజు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించారు. మండలంలోని 46 పంచాయతీల పీడీవోలు, గ్రీన్ అంబాసిడర్లు ఈ శిక్షణలో పాల్గొన్నారు. ఎంపీడీవో వి. పెంచల శ్యామ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాచగున్నేరిలోని ఎస్‌డబ్ల్యూపీసీ షెడ్డు వద్ద వర్మీ కంపోస్ట్ తయారు చేసే విధానం, బిన్‌బ్యాగ్ విధానం అమలుపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో కె. పద్మజ, మాజీ సర్పంచ్ బొట్టినేని జగన్నాథం నాయుడు, పీడీవో జి. వెంకట శివ తదితరులు పాల్గొన్నారు. రాచగున్నేరి ఎస్‌డబ్ల్యూపీసీ జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలిపే విధంగా కృషి చేస్తామని మాజీ సర్పంచ్ జగన్నాథం నాయుడు తెలిపారు.

## జాతీయ వేదికపై వ్యవసాయ కళాశాల విద్యార్థులు

తిరుపతి సిటీ, అక్టోబర్ 7 (ప్రభాతవార్త): జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షలో ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. అఖిల భారత వ్యవసాయ పరిశోధనా మండలి ఆధ్వర్యంలో జూలైలో నిర్వహించిన పీజీ, పీహెచ్‌డీ ప్రవేశ పరీక్షల్లో కళాశాల విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. కీటక శాస్త్ర విభాగంలో జి. రోషిని మూడో ర్యాంకు, గణాంక శాస్త్ర విభాగంలో కిరణ్‌కుమార్ ఐదో ర్యాంకు సాధించి ఢిల్లీలోని భారత వ్యవసాయ పరిశోధనా కేంద్రంలో సీట్లు పొందారు.పీజీ ప్రవేశ పరీక్షకు హాజరైన వారిలో 21 మంది విద్యార్థులు అర్హత సాధించగా, పీహెచ్‌డీ ప్రవేశ పరీక్షలో మరో తొమ్మిది మంది అర్హత సాధించారు. వీరిలో పలువురు కోయంబత్తూరు, బెంగళూరు, ధార్వాడ్, లూధియానా తదితర ప్రాంతాల్లోని ప్రముఖ వ్యవసాయ విశ్వవిద్యాలయాల్లో ఉన్నత విద్యకు సీట్లు పొందనున్నట్లు కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎస్. హేమలత తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు ఏడాదికి సుమారు రూ.1.60 లక్షల వరకు ఉపకార వేతనం లభించనుందని ఆమె పేర్కొన్నారు.విద్యార్థుల జాతీయ స్థాయి విజయాన్ని పురస్కరించుకుని కళాశాలకు విచ్చేసిన ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ పి.వి. సత్యనారాయణ వారిని సన్మానించి అభినందించారు. జాతీయ స్థాయిలో కళాశాలకు గుర్తింపు తీసుకువచ్చిన విద్యార్థుల ప్రతిభను ప్రశంసించారు.కార్యక్రమంలో వివిధ విభాగాల అధ్యాపకులు,విద్యార్థులుపాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి !

తవణంపల్లి, అక్టోబర్ 7 (ప్రభాతవార్త) : రోడ్డు ప్రమాదంలో వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన మండలంలోని అరగొండ చిత్తూరు రహదారి ఉత్తర బ్రాహ్మణ పల్లె రోడ్డు వద్ద బుధవారం సాయంత్రం జరిగింది. సంఘటనకు సంబంధించి స్థానిక ఎస్సై రమేష్ బాబు కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఉత్తర బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన వేల్యాయన (56) అనే వ్యక్తి తవణం పల్లెలో ఓ ప్రైవేట్ డైరీలో పని చేస్తున్నాడు. ఇతను విధులు ముగించుకుని సాయంత్రం తన టీవీఎస్ మోటార్ సైకిల్ పై ఇంటికి వెళుతుండగా ఉత్తర బ్రాహ్మణపల్లె క్రాస్ వద్ద చిత్తూరు నుంచి అరగొండ వైపు వస్తున్న కొండరాజు కాల్వకు చెందిన యోగేష్ అనే వ్యక్తి తన మోటార్ సైకిల్ పై వేగంగా వచ్చి ఢీకొన్నాడు. దీనితో వేల్యాయన తీవ్ర గాయాలు గుర్తై అక్కడికక్కడే మృతి చెందాడు. అలాగే యోగేష్ కు కూడా తీవ్ర గాయాలు కావడంతో అతన్ని 108 అంబులెన్స్ ద్వారా చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రమేష్ బాబు తెలిపారు.

## ప్రయాణికుల భద్రతే లక్ష్యం

**- ఆటోలు, సుమోలు, జీపులపై ప్రత్యేక తనిఖీలు- 17 కేసులు నమోదు - రూ.60,000 జరిమానా**

తిరుపతి కార్పొరేషన్, అక్టోబర్ 7 (ప్రభాతవార్త): శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాల నేపథ్యంలో తిరుపతికి వచ్చే భక్తులు, ప్రయాణికుల భద్రత, సౌకర్యానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ జిల్లా ఎస్పీ మరియు జిల్లా రవాణా శాఖ అధికారి ఆదేశాల మేరకు తిరుపతి రైల్వే స్టేషన్, ఆర్టీసీ బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో ఆటోలు, సుమోలు, జీపులపై రెండవ రోజు ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ప్రత్యేక తనిఖీల్లో అధిక చార్జీల వసూలు, పరిమితికి మించి ప్రయాణికులను తరలించడం, డ్రైవింగ్ లైసెన్స్, ఫిట్‌నెస్, పర్మిట్ తదితర నిబంధనల ఉల్లంఘనలకు సంబంధించి 17 కేసులు నమోదు చేసి రూ.60,000/ జరిమానా విధించారు.తిరుపతి జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో రైల్వే స్టేషన్ ఆటో యూనియన్ నాయకులతో ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్ణయించిన ఆటో చార్జీలను మాత్రమే ప్రయాణికుల నుంచి వసూలు చేయాలని స్పష్టం చేశారు. అధిక చార్జీలు వసూలు చేయరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి తిరుపతి శ్రీ కొర్రపాటి మురళీమోహన్, సీఐ శ్రీనివాసులు, ఎస్ఐ పురుషోత్తం, శ్రీనివాసరావు, అతికా నాజ్, రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవంపై అవగాహన



తిరుపతి, అక్టోబర్ 7 ప్రభాతవార్త:పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం సైకాలజీ విభాగం ఆధ్వర్యంలో రేపు ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవ కార్యక్రమం నిర్వహించనున్న సందర్భంగా ఈ కార్యక్రమంపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు.సైకాలజీ విభాగం విద్యార్థినులు ఫ్లాష్‌మాబ్ నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహభరితమైన నృత్య ప్రదర్శనతో అందరినీ ఆకట్టుకుంటూ నిర్వహించనున్న ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవ కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని తెలియజేశారు. నృత్య ప్రదర్శన అనంతరం విద్యార్థులు కార్యక్రమం ప్రాధాన్యత గురించి ప్రత్యేకంగా ప్రకటించారు. మానసిక ఆరోగ్యం పట్ల అవగాహన పెంపొందించడం, సానుకూల దృక్పథాన్ని ప్రోత్సహించడం మానసిక ఆరోగ్య ప్రాధాన్యతను ప్రతి ఒక్కరికీ చేరవేయడం ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశ్యమని సైకాలజీ విభాగం తెలిపింది.

## స్థానిక ఎన్నికల్లో సత్తాచాటుతాం

**-పార్టీ నమ్మకాన్ని మరింత రెట్టింపుతో కాపాడుతా-నీలంబాలాజీ**



తిరుపతి,అక్టోబర్ 7ప్రభాతవార్త: జరగనున్న స్థానిక ఎన్నికల్లో వైసిపి సత్తాచాటుతామని, ఆ దిశగా పార్టీలో అందరినీ కలుపుకుని పనిచేస్తానని వైసిపి తిరుపతి పార్లమెంట్ రాష్ట్ర కార్యదర్శి నీలం బాలాజీ తెలిపారు. పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, ఉమ్మడిజిల్లా వైసిపి అధ్యక్షుడు భూమన కరుణాకర్‌రెడ్డి, సమన్వయకర్త భూమన అభినయ్‌రెడ్డి తనపై ఉంచిన నమ్మకాన్ని మరింత రెట్టింపుతో పనిచేసి అభ్యర్థుల గెలుపుకు పూర్తిస్థాయిలో కృషి చేస్తానని అన్నారు. వైసిపి రాష్ట్ర అధినేత జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రపార్టీ కమిటీల్లో తిరుపతి పార్లమెంట్ కార్యదర్శిగా నీలంబాలాజీని నియమిస్తూ ఉత్తర్వులు జారీచేశారు. ఇప్పటికే పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్న బాలాజీ ఈ పదవితో స్థానిక ఎన్నికల సమయంలో తనదైన శైలిలో పార్టీని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం కూడా ఉంది. ఇదీ తనపై ఉంచిన బాధ్యత అని ,పార్టీకోసం అహర్నిశలు పనిచేస్తానని అన్నారు.

## ఉన్నత పాఠశాలను పరిశీలించిన ఇస్రో బృందం



శ్రీకాళహస్తి అక్టోబర్ 7 ప్రభాతవార్త: శ్రీకాళహస్తికి సమీపంలోని శ్రీహరికోట ఇస్రోలో జరుగుతున్న ప్రపంచ అంతరిక్ష వారోత్సవాల్లో భాగంగా ఈ నెల 9న శ్రీకాళహస్తిలోని ఆర్‌పిబియస్ జిల్లా పరిషత్ బాలురు ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించనున్నట్లు తెలిసింది. ఈనేపథ్యంలో బుధవారం ఇస్రో బృందం పాఠశాలను పరిశీలించారు. ఇస్రో నుంచి శాస్త్రవేత్తలు శ్రీనివాసులురెడ్డి, మోహన్‌రావు, శ్రీనివాసరావు,మునీర్‌లు పాఠశాలలో వాతావరణం ఎక్కడ సమావేశం ఏర్పాటు చేయాలనే అంశాలను వివరించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు మీడియాతో మాట్లాడుతూ ఈ నెల 4 నుంచి 10 వరకు ఇస్రో పరిశోధన సంస్థ ప్రపంచ వ్యాప్తంగా అంతరిక్ష వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు వివరించారు. దక్షిణ భారత దేశంలోని ఐదు రాష్ట్రాల్లో అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 9న ఇస్రో సంస్థ తమ సంబంధించిన రాకెట్ నమూనాలను,స్పేస్ నమూనాలను, శ్రీకాళహస్తిలోని ఆర్‌పిబియస్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రదర్శించుటకు నిర్ణయించినట్లు తెలిపారు. ఈ మేరకు శాస్త్రవేత్తలకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తీగల వెంకటయ్య పాఠశాల పరిసరాలను వివరించారు.

## దసరా పోస్టర్ల ఆవిష్కరణ



శ్రీకాళహస్తి,అక్టోబర్ 7 ప్రభాతవార్త: ఈ నెల 11 నుంచి ప్రారంభం కానున్న అమ్మవారి నవరాత్రి మహోత్సవాల ఆహ్వాన పత్రికలను, గోడపత్రికలను బుధవారం ఆలయంలోని సమావేశం హాలులో శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి ఆవిష్కరించారు. ఆయన ఆలయానికి రాగా చైర్మెన్ కొట్టెసాయి ప్రసాద్,ఇఓ బికె వెంకటేశులు ఆలయ మర్యాదలతో వేదపండితులతో స్వాగతం పలికారు.ఈ సందర్భంగా దసరా మహోత్సవాల పత్రికలను ఆవిష్కరించారు.ఈ నెల 11 నుంచి జరిగే దసరా మహోత్సవాలకు సంబంధించి అనుబంధ ఆలయాలైన కనకాచలంపై వెలసిన దుర్గమ్మ, ముత్యాలమ్మ గుడిలో వెలసిన ముత్యాలమ్మ, ఏడుగంగమ్మల ఆలయంలో ఏర్పాట్లును గురించి ఎంఎల్‌ఏ అధికారులతో సమీక్షించారు. ఆవిష్కరణ కార్యక్రమాల్లో ఎంఎల్‌ఏతో పాటు చైర్మెన్ కొట్టె సాయి ప్రసాద్,సభ్యుడు వాకచర్ల గుర్రప్పశెట్టి, మాజీ కౌన్సిలర్ అనిత,కన్నలి ప్రతాప్‌రెడ్డి, ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్, ఎఇఓ విద్యాసాగర్‌రెడ్డి, లోకేష్‌రెడ్డి, హేమామాలిని, చిన్నఆలయాల ఇన్‌చార్జి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## దంత సమస్యల పట్లఅవగాహన

శ్రీకాళహస్తి, అక్టోబర్ 7 ప్రభాతవార్త : స్మార్ట్ లివింగ్ ప్రోగ్రామ్‌లో భాగంగా హెల్దీ ఇండియా హ్యాపీ ఇండియా కార్యక్రమాన్ని శ్రీ చైతన్య విద్యాసంస్థల ఆధ్వర్యంలో డాక్టర్ లక్ష్మీనారాయణచే ఉచిత దంత వైద్యశిబిరాన్ని బుధవారం నిర్వహించారు.శ్రీ చైతన్య టెక్నో స్కూల్‌లో ఎస్.వి డెంటల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ, చిన్నతనం నుండే పిల్లల్లో దంత సమస్యల పట్ల, పరిశుభ్రత పట్ల అవగాహన కల్పించడం ఎంతో అవసరమన్నారు. చైతన్య విద్యాసంస్థల ఏజీఎం సురేష్ మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి దంతాలను శుభ్రంగా ఉంచుకుంటూ ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ డి.సుకన్య, వైస్ ప్రిన్సిపాల్ సుధాకర్, డి.సురేంద్ర మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. విద్యార్థులందరికీ దంత పరీక్షలు నిర్వహించి అవగాహన కల్పించారు.

## అన్నదానానికి రూ.1.16లక్షల విరాళం



శ్రీకాళహస్తి,అక్టోబర్ 7 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి బుధవారం విజయవాడకు చెందిన పునుకొల్లు ఫణీశ్వరబాబు రూ.1,16,001లు విరాళాన్ని ఆలయ ఇఓ బికె వెంకటేశులు, చైర్మెన్ కొట్టెసాయి ప్రసాద్‌లకు అందజేసారు. ఆలయంలో స్వామి అమ్మవార్ల ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేసారు.వేదపండితులచే ప్రత్యేకాశీర్వచనాలతో పాటు స్వామిఅమ్మవార్ల తీర్థప్రసాదాలు అందించారు. భక్తుల సేవలకు దాతల దాతృత్వం ఎంతో అభినందనీయం అని చైర్మెన్ సాయిప్రసాద్ అన్నారు.

## కొనతనేరిలో గోకులం షెడ్లకు భూమిపూజ



తొట్టంబేడు, అక్టోబర్ 7 ప్రభాతవార్త: మండలంలోని కొణతనేరి పంచాయతీలో రెండు గోకులం షెడ్లు నిర్మాణానికి రూ.3. 85 లక్షలు మంజూరు అయ్యాయి.ఈ నిధులతో రెండు గోకులం షెడ్డులను నిర్మించారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో పాడి రైతుల కల నెరవేరే సమయం ఆసన్నమైంది. ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి చొరవతో తొట్టంబేడు మండలంలో గోకులం షెడ్ల నిర్మాణానికి మహూర్తం ఖరారైంది. మండలంలోని కొనతనేరి గ్రామ పంచాయతీ పరిధిలో రెండు ప్రాంతాల్లో బుధవారం భూమిపూజ నిర్వహించారు. మాజీ మండల పార్టీ అధ్యక్షులు గాలి మురళి నాయుడు ముఖ్యఅతిధిగా హాజరై పూజలు జరిపారు. త్వరలో ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డిచేనప్రారంభోత్సవం నిర్వహిస్తామన్నారు.

## ఈదులగుంటలో రోడ్డుకు మహర్దశ : వార్తకు స్పందన



తొట్టంబేడు, అక్టోబర్ 7 ప్రభాతవార్త : శ్రీకాళహస్తి పట్టణానికి సమీపంలోని ఈదుల గుంట రోడ్డుకు మహర్ధశ కల్పించారు. వార్త దినపత్రికలో ఈదుల గుంట రాత మారదా అనే వార్తకు స్పందించిన పంచాయతీ అధి కారులు సత్వరమే స్పందించారు. ఈదుల గుంట గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యకు తక్షణ పరిష్కారం చూపారు. తొట్టంబేడు2 సచివాలయ పరిధిలోని ఈదులగుంట గ్రామంలో డిగ్రీ కళాశాల నుండి ఎల్‌ఐసీ కాలనీకి వెళ్లే ప్రధాన రహదారి గత కొంతకాలంగా పిచ్చిమొక్కలు, ముళ్లపొదలతో నిండిపోయి అధ్వానంగా మారింది. ఇరువైపులా పెరిగిన పొదల వల్ల పాదచారులు, విద్యార్థులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, పాములు, క్రిమికీటకాల భయంతో ప్రజలు వణికిపోతున్నారని ఇటీవల వార్త దినపత్రికలో పాలకులు మారిన మారని ఈదులగుంట తలరాత అనే ప్రత్యేక కథనం ప్రచురితమైంది. ఈ కథనానికి స్పందించిన తొట్టంబేడు పంచాయతీ కార్యదర్శి జ్ఞానప్రకాశ్ బుధవారం తన సిబ్బందితో కలిసి స్వయంగా రంగంలోకి దిగారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చిచెట్లను, ముళ్లపొదలను పూర్తిగా తొలగించి, రోడ్డును శుభ్రం చేశారు. సమస్యను వెంటనే పరిష్కరించిన పంచాయతీ కార్యదర్శి జ్ఞానప్రకాశ్ కుస్థానిక ప్రజలు, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

## పదవులు వస్తాయి పోతాయి...సేవేశాశ్వతం : మాజీ వైస్ ఎంపీపీ



తొట్టంబేడు, అక్టోబర్ 7 ప్రభాతవార్త: ఐదేళ్ల పాటు తొట్టంబేడు మండలానికి వైస్ ఎంపీపీగా సేవలందించిన కన్నలి మల్లికమ్మకు బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో ఘనంగా వీడ్కోలు పలికారు. అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు హాజరు కాగా ఈ సన్మాన కార్యక్రమం అందరి మనసులను అందుకుంది. ఎంపీడీవో సురేంద్రనాథ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో భార్గవ్‌లు మల్లికమ్మకు జ్ఞాపికను అందజేసి, శాలువాతో సత్కరించి గౌరవించారు. ఇటీవల జరిగిన ఎంపీపీ, జడ్పీటీసీల విరమణ సభకు అనివార్య కారణాల వల్ల రాలేకపోయాను. గత ఐదేళ్ల కాలంలో నాపై నమ్మకంతో వైసీపీ ప్రభుత్వం ఎంపీటీసీగా, ఆ తర్వాత వైస్ ఎంపీపీగా అవకాశం ఇచ్చింది. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు నావంతు కృషి చేశాను. పేదలకు ప్రభుత్వ పథకాలు అందేలా చూడటమే నా ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నాను. పేదవాడి కళ్లల్లో ఆనందం చూడటమే నాకు కొండంత సంతోషం అని చెప్పారు. పదవులు వస్తాయి, పోతాయి, కానీ మనం చేసిన సేవలు, మనం పంచిన ప్రేమ మాత్రమే ప్రజల గుండెల్లో ఎల్లప్పుడూ గుర్తుండిపోతాయి. తన సన్మాన కార్యక్రమం రోజున కూడా తన సంతోషాన్ని ఇతరులతో పంచుకోవాలని భావించిన మల్లికమ్మ, ఎంపీడీవో కార్యాలయంలో నిత్యం కష్టపడే అటెండర్లకు నూతన వస్త్రాలను స్వయంగా అందజేసి తన పెద్ద మనసును చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో భార్గవ్, సీనియర్ అసిస్టెంట్, వైసీపీ సీనియర్ నాయకులు కన్నలి భాస్కర్ రెడ్డి, మండల కార్యాలయ సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## వేషధారణతో సమాజ సేవకుల గొప్పతనం

**-పరశురామేశ్వరుని సేవలో అన్నపూర్ణమ్మ**



ఏర్పేడు,అక్టోబర్ 7 ప్రభాతవార్త: మండలంలోని గుడిమల్లంలో వెలసిన అనందవల్లి సమేత పరశురా మేశ్వరుని ఆలయంలో బుధవారం సినీ క్యారెక్టర్ నటి అన్నపూర్ణ కుటుంబసభ్యులతో కలసి దర్శించుకున్నారు.ఆమెకు ఆలయ చైర్మెన్ బత్తల గిరినాయుడు సారధ్యంలో ఇఓ మునిశేఖర్, ఆలయ వేదపండితుడు వంశీ కృష్ణలు స్వాగతం పలికారు.స్వామి అమ్మవార్లను దర్శించుకున్న ఆమెకు ఆలయ మర్యాదలతో ప్రత్యేకాశీర్వచనాలు అందించారు. కాగా ఆలయ చరిత్రను అభివృద్దిని వివరించారు. కాగా రాజమండ్రి 42వ బెటాలియన్ ఎస్పి జయ కుమార్ కుటుంబసభ్యులతో హాజరయ్యారు.

## బ్లూ స్టార్ కంపెనీలో ఉద్యోగ అవకాశాలు : కొట్టే సాయి ప్రసాద్

శ్రీకాళహస్తి అక్టోబర్ 7 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతకు జనసేన పార్టీ ఉపాధి అవకాశం కల్పించనున్నట్లు చైర్మెన్ ప్రకటించారు. పట్టణ చరిత్రలోనే మొదటిసారిగా జనసేన పార్టీ కార్యాలయంలో భారీ జాబ్ మేళాను నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ప్రముఖ బ్లూ స్టార్ ఏసీ కంపెనీ ఆధ్వర్యంలో ఈ ఉద్యోగ నియామకాలు జరగనున్నాయి. స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే సంకల్పంతో జనసేన ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. శుక్రవారం ఉదయం నుండి మధ్యాహ్నం వరకు జరుగుతుందన్నారు. అర్హులైన నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.

## మున్సిపల్ కార్మికులకు యూనిఫామ్స్ పంపిణీ



శ్రీకాళహస్తి, అక్టోబర్ 7 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి పట్టణం అందంగా, ఆరోగ్యంగా ఉండటం వెనుక ఉన్న నిజమైన హీరోలు పారిశుధ్య కార్మికులేనని, వారి చెమటతోనే పట్టణం ప్రతిరోజూ కొత్తగా మెరుస్తోందని పురపాలక సంఘ కమిషనర్ కె.వి.కృష్ణారెడ్డి కొనియాడారు. పురపాలక సంఘ కార్యాలయంలో బుధవారం పారిశుధ్య కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. అహర్నిశలు శ్రమిస్తున్న కార్మికులకు కమిషనర్ యూనిఫామ్స్, కొబ్బరి నూనె, సబ్బులు, చెప్పులు, టవల్స్ వంటి రక్షణ మరియు నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఎండ, వాన అని చూడకుండా ప్రతిరోజూ తెల్లవారుజామునే లేచి పట్టణాన్ని శుభ్రం చేసే వీరి సేవలు అమూల్యం, అభినందనీయం. ఈ కార్యక్రమంలో డీఈ రవి ప్రకాష్, ఏఈ తేజస్విని, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు దాము, సుధాకర్, పవన్, ఎన్విరాన్‌మెంట్ సెక్రటరీలు, మేస్త్రీలు మరియు పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపల్ పోరుకు సిద్ధం కండి



శ్రీకాళహస్తి, అక్టోబర్ 7 ప్రభాతవార్త: రానున్న మున్సిపల్ ఎన్నికల సమరానికి కార్యకర్తలంతా సైనికుల్లా సిద్ధం కావాలని యూనిట్ ఇంచార్జి నెమళ్లూరు బుజ్జి పిలుపునిచ్చారు. ప్రతినెల మొదటి బుధవారం నిర్వహించే యూనిట్ మీటింగ్ బుధవారం పట్టణంలోని ఎన్టీఆర్ నగర్‌లో బుజ్జి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్లుగా భావించి సుపరిపాలన అందిస్తోందన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో పరుగులు పెడుతున్నారన్నారు. శ్రీకాళహస్తి అభివృద్ధికి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి అహర్నిశలు కష్టపడుతూ అనేక అభివృద్ధి పనులు చేపడుతున్నారన్నారు. ఈ సమావేశంలో బూత్ ఇంచార్జిలు ఆకుల సునీత, చెందేటి బాలయ్య, మెదూరు శివకుమార్, కార్యకర్తలు రమేష్ బాబు, తేజ, ప్రసాద్, శివ, వాసు, చెంచు రామయ్య, రత్నమ్మ, కరీముల్లా, షరీఫ్, కృష్ణమాచారి, కోటచారి, హరి, మునిబాబు తదితరులు పాల్గొన్నారు.

## జనసేనలోకి శెట్టిపల్లి సురేష్‌కు ఆహ్వానం!



శ్రీకాళహస్తి, అక్టోబర్ 7 ప్రభాతవార్త : పట్టణ ప్రముఖులు, పారిశ్రామికవేత్త, మాజీ టౌన్ బ్యాంక్ చైర్మన్ శెట్టిపల్లి సురేష్‌ను జనసేన పార్టీలోకి ఆహ్వానించారు. అమరావతి, తాడేపల్లిలోని జనసేన కేంద్ర కార్యాలయంలో పార్టీ అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సమక్షంలో పార్టీలో చేరిన అనంతరం నియోజక వర్గంలో ఆత్మీయ భేటీలు నిర్వహిస్తున్న జనసేన నాయకులు మిద్దెల హరి, సత్రవాడ ప్రవీణ్ బుధవారం శెట్టిపల్లి సురేష్ ను ఆయన స్వగృహంలో కలిశారు. శాలువాతో సన్మానించి జనసేన పార్టీలోకి రావాలని ఆహ్వానించారు. ఈ సందర్భంగా శెట్టిపల్లి సురేష్ మాట్లాడుతూ, త్వరలోనే పవన్ కళ్యాణ్ సమక్షంలో జనసేన పార్టీలో చేరబోతున్నట్లు ప్రకటించారు. అనంతరం ఇరువురు నాయకులను ఘనంగా సన్మానించారు. ఈ ఆత్మీయ భేటీలో మాజీ కౌన్సిలర్ జయదేవన్ గిరి, పోలస్వామి వేణు, మునిశేఖర్, పోలి గణేష్, లీలా కుమార్‌లు పాల్గొన్నారు.

## తడి పొడి చెత్తపై బాధ్యతగా వ్యవహరించాలి



బుచ్చినాయుడు కండ్రిగ అక్టోబర్ 7 ప్రభాతవార్త: ప్రజా ఆరోగ్య విషయంలో పరిశుభ్రత, తడి పొడి చెత్త నిల్వ విషయంలో హోటల్ వ్యాపారస్తులు, వివిధ రకాల వ్యాపారస్తులు బాధ్యతగా వ్యవహరించాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సట్టారీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని సూళ్లూరుపేట డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసర్ చిన్నప్పరెడ్డి వ్యాపారస్తులకు సూచించారు బుధవారం మండల కేంద్రంలో తడి పొడి చెత్తలపై ప్లే కార్డులతో ఎంపీడీవో వెంకటరత్నమ్మ పంచాయితీ కార్యదర్శుల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి పనులు, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల విషయంలో ఆయా గ్రామ పంచాయతీ సెక్రటరీలు సకాలంలో అందుబాటులో ఉండాలని ఎంపీడీవో తెలిపారు మండల కేంద్రంలో పంచాయతీ సెక్రెటరీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ సి షణ్ముఖ,ఈ ఓపిఆర్‌డి చిరంజీవులు, పంచాయతీ సెక్రటరీలు, అధికారులు పాల్గొన్నారు.

## అనారోగ్య బాధితులకు సీఎం సహాయనిధి భరోసా



బుచ్చినాయుడు కండ్రిగ, అక్టోబర్ 7 ప్రభాతవార్త: వైద్య ఖర్చులతో సతమతమవు తున్న పేద కుటుంబాలకు సీఎం సహాయనిధి కొండంత అండగా నిలుస్తోందని కూటమి నాయకులు కూరపాటి శంకర్‌రెడ్డి అన్నారు. మండలంలోని పలు గ్రామాలకు చెందిన 8 మంది బాధితులకు మొత్తం రూ. 3,35,889 విలువైన సీఎం సహాయనిధి చెక్కులను ఆయన అందజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని, ఆర్థిక ఇబ్బందులతో వైద్యం చేయించుకోలేని వారికి సీఎం సహాయనిధి ద్వారా చేయూతనిస్తున్నామని శంకర్ రెడ్డి తెలిపారు. ప్రజలకు ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని, సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.